జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 74 | హైదరాబాద్, మే 30 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# తెలంగాణలో మరో కొత్త పార్టీ..!



హైదరాబాద్: తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావానికి సన్నాహాలు జరుగుతున్నాయని సమాచారం. గత కొంత కాలంగా తటస్థంగా ఉంటున్న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేంద్రంగా కొత్త పార్టీకి అంకురార్పణ జరగనున్నట్టు తెలిసింది. పొంగులేటి బీఆర్ఎస్ ను వీడిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ నుంచి ఆఫర్లు వచ్చినా ఎందులోనూ చేరలేదు. బీజేపీ నేతలు పలు మార్లు చర్చలు జరిపినా ఫలవంతం కాలేదు. తామే ఓ కొత్త పార్టీ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుంది..? అనే అంశంపై పొంగులేటి తెలంగాణ వ్యాప్తంగా సర్వేలు చేయించుకుం టున్నారని తెలుస్తోంది. తమ వెంట ఎవరు వస్తారు..? ఎవరు చేరితే లాభం చేకూరుతుంది? అనే అంశాలపైనా పొంగులేటి చర్చిస్తున్నారని సమాచారం. ఇందు కోసం ప్రజాబలం కలిగి, వివిధ పార్టీల్లో అసంతృప్తితో ఉన్న నేతలతో పొంగులేటి టచ్ లోకి వెళ్లినట్టు తెలిసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు కనీసం 20 నుంచి 25 సీట్లను గెలుచుకోవడం ద్వారా రాష్ట్ర రాజకీయాలను శాసించ వచ్చనేది పొంగులేటి వ్యూహంగా కనిపిస్తోంది.

**కలిసి రానున్న కాంగ్రెస్ అసంతృప్తులు**

కర్నాటక ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి క్రేజ్ పెరిగింది. అయితే ఆ పార్టీలో చేరేందుకు చాలా మంది వెనుకడుగు వేస్తున్నారు. అక్కడి గ్రూపు రాజకీయాల కారణంగా ఇబ్బంది పడుతున్న సీనియర్లు కొత్తగా ఏర్పాటు కాబోయే పార్టీ వైపు చూస్తున్నారు. వారితో పొంగులేటి చర్చలు జరిపినట్టు సమాచారం. ఇప్పటి వరకు కేవలం ఖమ్మం జిల్లా పాలిటిక్స్ కే పరిమితమైన పొంగులేటి రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా తమతో కలిసొచ్చే వారి కోసం ఆరా తీస్తున్నారని తెలిసింది.

**వెంట నడిచేదెవరు..!**

రాష్ట్ర రాజకీయాల్లో తెలంగాణ వాక్యూమ్ తో ఓ పార్టీకి అవకాశం ఉంది. తెలంగాణ అస్తిత్వం.. ఉద్యమ సమయంలోని ట్యాగ్ లైన్స్ గా ఉన్న నీళ్లు, నిధులు, నియామకాల కల సాకారం కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని పేర్కొంటూ కొత్త పార్టీ ఏర్పాటయ్యే అవకాశం ఉంది. పార్టీ ఏర్పాటు, నడపడం డబ్బులతో కూడుకొన్న పని కావడం.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పార్టీ నడిపే సత్తా ఉండటంతో మిగతా నాయకులు ఆయన వైపు చూస్తున్నారని సమాచారం.

# తొలిరోజే సెంగోల్ వంగిపోయింది..

## రెజ్లర్లపై పోలీసుల తీరును ఖండించిన సీఎం స్టాలిన్



తమిళనాడు: పార్లమెంట్ ప్రారంభోత్సవం తొలిరోజే ప్రతిష్ఠించిన చారిత్రాత్మక సెంగోల్ వంగిపోయిందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వ్యాఖ్యానించారు. సరిగ్గా ప్రారంభోత్సవం రోజే ధర్మానికి ప్రతీక, మన చారిత్రక సంప్రదాయం అపహాస్య పాలైందన్నారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న రెజ్లర్లను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై స్టాలిన్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.రెజ్లర్లపై ఢిల్లీ పోలీసుల తీరును సీఎం స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. గత కొన్ని రోజులుగా న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లర్లకు బీజేపీ ప్రభుత్వం ఏమీ చేయలేదని, డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ట్విట్టర్ ద్వారా విమర్శించారు. 'శాంతియుతంగా పార్లమెంట్ వెలుపల నిరసన తెలిపేందుకు వచ్చిన రెజ్లర్లను ఈడ్చుకెళ్లి నిర్బంధించడం అనేది ఖండించదగ్గ విషయం. ఈ ఘటనతో ధర్మానికి ప్రతీక అయిన సెంగోల్ మొదటిరోజే వంగిపోయినట్లు అర్ధమవుతోంది. రాష్ట్రపతిని పక్కకు తప్పించి, ప్రతిపక్షాల బహిష్కరణల మధ్య కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం రోజున ఇలాంటి దారుణం జరగడం న్యాయమేనా?' అని స్టాలిన్ ట్విట్టర్ వేదికగా కేంద్రాన్ని నిలదీశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కు వ్యతిరేకంగా టాప్ రెజ్లర్లు నెల రోజులుగా ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరి ఆందోళనకు బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో.. రెజ్లర్లు ఆదివారం కొత్త పార్లమెంటు భవనం వైపు ర్యాలీగా వెళ్తుండగా ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, భజరంగ్ పునియాతో పాటు ఇతర ఆందోళనకారులను నిర్బంధించి పోలీస్ స్టేషన్లకు తరలించి, రెజ్లర్లపైనే కేసులు నమోదుచేశారు.

# రెజ్లర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా..?

## ప్రశ్నించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్: జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు మంత్రి కేటీఆర్ మద్దతు ప్రకటించారు. రెజ్లర్లపై ఢిల్లీ పోలీసుల తీరును కేటీఆర్ ఖండించారు. అంతర్జాతీయ వేదికపై దేశ ఖ్యాతిని చాటిన రెజ్లర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని కేటీఆర్ ప్రశ్నించారు. రెజ్లర్లకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలి. వారికి మనందరం గౌరవం ఇవ్వాలని కేటీఆర్ కోరారు.ఢిల్లీలోని జంతర్‌మంతర్ ఆదివారం రణరంగమైన విషయం తెలిసిందే. నెల రోజులకు పైగా ఆందోళనలు కొనసాగిస్తున్న రెజ్లర్ల పట్ల కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీ పోలీసులు, ప్రత్యేక బలగాలు కర్కశంగా ప్రవర్తించాయి. లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని, అరెస్టు చేయాలన్న డిమాండ్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెడచెవిన పెట్టడానికి నిరసనగా ఆదివారం కొత్త పార్లమెంట్ భవనం వద్ద 'మహిళా సమ్మాన్ మహాపంచాయత్' నిర్వహించ తలపెట్టారు. ఇందులో భాగంగా కొత్త పార్లమెంట్‌కు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన రెజ్లర్లను పోలీసులు నిర్బంధించారు. దీంతో నిరసనకారులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, భజరంగ్ పునియాతో పాటు ఇతర ఆందోళనకారులను నిర్బంధించి పోలీస్ స్టేషన్లకు తరలించి, రెజ్లర్లపైనే కేసులు నమోదుచేశారు. నిందితుడ్ని ప్రభుత్వం రక్షిస్తున్నదని వినేశ్ ఫొగట్ ఆక్షేపించారు.



### ప్రభుత్వం మెడలు వంచి దళిత బంధు తీసుకోవాలె: ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్:దళిత బంధు స్కీంను ఎమ్మెల్యేల పరిధి నుంచి తీసివేయాలన్నారు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య. హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత బంధు కొరకు ఎస్సీ 57 ఉపకులాల లొల్లి...అనే అంశంపై ధర్నా చేపట్టారు. ఈ ధర్నలో ఆర్ కృష్ణయ్య పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఎస్సీ ఉపకులాకు పూర్తీగా మద్దతు తెలుపుతున్నమని తెలిపారాయన. దళిత బంధులో ఎమ్మెల్యేలు కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు.

(మిగతా 2లో..)

# అమరజ్యోతిని పరిశీలించిన కేసీఆర్



హైదరాబాద్: హుస్సేన్ సాగర్ తీరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం అమరజ్యోతిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పరిశీలించారు. అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో వారికి గుర్తుగా స్మారక స్తూపాన్ని నిర్మిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పదేళ్లు కాబోతున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 2 నుంచి 22 వరకు ఉత్సవాలు జరుగనున్నాయి. జూన్ 22న 'అమరుల సంస్మరణ' కార్యక్రమం జరుగనున్నది. తెలంగాణవ్యాప్తంగా పల్లెపల్లెనా, పట్టణాలు, నగరాల్లో, విద్యాలయాల్లో అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించనున్నారు.అమరుల సంస్మరణ తీర్మానాలు చేయనున్నారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరిస్తారు. అదే రోజు ట్యాంక్ బండ్‌పై కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు అమరుల స్మారకాన్ని సీఎం కేసీఆర్ అదే రోజున ఆవిష్కరించనున్నారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ స్తూపాన్ని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణం పనులను పరిశీలిస్తూ కలియతిరిగారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని అండ్‌బీ అధికారులకు సీఎం ఆదేశించారు. ఇప్పటికే పనులన్నీ పూర్తయి చివరిదశ సుందరీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్లు భవనాల శాఖ ఇంజినీర్లకు సీఎం పలు సూచనలు చేశారు. అమరుల స్మారకానికి ముందున్న విశాలమైన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. విగ్రహానికి రెండు వైపులా అత్యద్భుతమైన ఫౌంటేన్లతో సుందరంగా తీర్చిదిద్దాలని ఆర్‌అండ్‌బీ ఇంజినీర్ శశిధర్‌ను సీఎం ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నన్ని రోజులు అమరుల స్మారకం వద్దకు వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. అక్కడ నుంచి బీఆర్‌కే భవన్ వద్ద నిర్మించిన వంతెనల నిర్మాణాన్ని సీఎం పరిశీలించారు.

# తెలంగాణలో కొత్త పొత్తుపొడుపులు..

### డీకే శివకుమార్‌తో షర్మిల భేటీ



కర్ణాటక: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పొత్తు పొడుపుకు షేక్ హ్యాండ్ ఇవ్వబోతోందా? అది కూడా ఇప్పటిదాకా తమను విమర్శిస్తూ వచ్చిన వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలతో టీ కాంగ్రెస్ పొత్తు పెట్టుకోబోతోందా? తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తుకు వయా కర్నాటక రహదారిగా కానుందా? కొద్ది రోజులుగా తెలంగాణలో కాంగ్రెస్–వైఎస్సార్టీపీ పొత్తు ఉంటుందన్న వార్తలు గుప్పుమంటున్నాయి. రెండు పార్టీల పొత్తుల విషయంలో కర్నాటక డిప్యూటీ సీఎం శివకుమార్ మధ్యవర్తిత్వం వహిస్తున్నారా? అనే అనుమానాలు కూడా బలపడుతున్నాయి. ఈ మేటర్‌లో ఇప్పటికే హైకమాండ్ ఎంటరైందంటూ వార్తలు కూడా వస్తున్నాయి.ఎన్నికలకు ఆరు నెలల కంటే తక్కువే సమయం ఉండటంతో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. పాదయాత్రతో ఇప్పటికే జనాల్లోకి వెళ్లిన వైటీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహాలు చూస్తుంటే కాంగ్రెస్ వైపు ఆమె దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఇటు తెలంగాణలో కాకుండా అటునుంచి నరుక్కొచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్టు స్పష్టమవుతోంది. తాజాగా ఆమె బెంగళూరు వెళ్లి KPCC అధ్యక్షుడు, కర్నాటక డిప్యూటీ సీఎం శివకుమార్‌తో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత డీకే శివకుమార్‌తో షర్మిల సమావేశం కావడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తించింది. దాదాపు అరగంట పాటు ఇద్దరి మధ్య సమావేశం జరిగినట్టు సమాచారం.

# మోదీ పాలనలో అవినీతికి తావు లేదు: రామ్ మేఘవాల్



ఢిల్లీ: మోదీ పాలనలో అవినీతికి తావు లేదని అన్నారు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్. మోదీ పాలన తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ మాదాపూర్‌లోని దసపల్లా హెూటల్‌లో ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద రూపాయలు రిలీజ్ చేస్తే లబ్ధిదారుకు రూ. 15 కూడా చేరేది కాదని.. దీంతో మోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించిందన్నారు. అందుకే నేరుగా లబ్ధిదారుల ఖాతలో డబ్బులను జమచేయాలని నిర్ణయించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ గృహాలను నిర్వహించిన సందర్భంలో ఇదే జరిగేదని అన్నారు. కానీ అధికారులు, రాజకీయ నేతల మధ్య ఎందరికి అందాయో తెలియదన్నారు.మోడీ ప్రధాని వచ్చిన తర్వాత ఇండ్ల నిర్మాణాలకు జియో ట్యాగింగ్ చేయడంతో నేరుగా లబ్ధిదారుకు ఫలాలు అందున్నాయని అన్నారు. 2047 టార్గెట్ విజన్‌తో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని అన్నారు. భారత దేశ వికాసానికి ప్రధాని మోదీ కృషిచేస్తున్నారని స్పష్టం చేశారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ కృషిచేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో ఇండ్లు నిర్మిస్తామని చెప్పేది.. కానీ నిర్మించేవారు కాదన్నారు. (మిగతా 2లో..)



## మేధా చారిటబుల్ ట్రస్ట్ స్కాలర్షిప్ కు చేవెళ్ల మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



చేవెళ్ల,మే 29,(ప్రజా పాలన):ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు మేధా చారిటబుల్ ట్రస్ట్ వారు మేధా సంపూర్ణ శిక్ష స్కాలర్షిప్ ను పై చదువుల కొరకు అందజేస్తున్నారు. మేధ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన స్కాలర్షిప్ పరీక్షల్లో తెలంగాణ మోడల్ స్కూల్ చేవెళ్ల పదవ తరగతి విద్యార్థి సాయి సుధ సెలెక్ట్ కావడం జరిగింది. సాయి సుధ అల్లవాడ గ్రామానికి చెందిన అరుంధతి మదన్మోహన్ రావు కూతురు.అయితే మేధా చారిటబుల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం తెలంగాణలోని 100 మంది విద్యార్థులను ఎంపిక చేస్తుందనీ అందులో గత సంవత్సరం రవి కుమార్ అనే విద్యార్థి సెలెక్ట్ కాగా ఈ సంవత్సరం కూడా పరంపరతాను నిలుపుతూ సాయి సుధ సెలెక్ట్ కావడం అభినందనీయమని ప్రిన్సిపాల్ టేనావతి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల నుండి మెరిట్ విద్యార్థులకు అవసరమైన వనరులను అందించడం విద్యార్థుల అవగాహనను పెంచడానికి, వారి పనితీరును వ్యక్తిగతంగా పర్యవేక్షించడానికి మార్గనిర్దేశం చేయడం కోసం రేపటి నిపుణులకు స్కాలర్షిప్ అనే లక్ష్యంతో చారిటబుల్ ట్రస్ట్ వారు ముందుకెళ్తున్నారని ప్రిన్సిపల్ అన్నారు.ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆ విద్యార్థిని అభినందించారు.

## రామోజీ ఫౌండేషన్ ద్వారా నిర్మించిన వాటర్ ట్యాంక్ ప్రారంభించిన నాగంపల్లి సర్పంచ్ ఎంపీటీసీ





ఇబ్రహీంపట్నం మే తేది 29 ప్రజా పాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో రామోజీ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలు నుండి దత్తత తీసుకొని గ్రామపంచాయతీ భవనాన్ని స్కూల్ భవనాన్ని నిర్మించి సీసీ రోడ్లను వేయడం జరిగింది ఈరోజు నూతనంగా లక్ష యాభై వేల లీటర్ల మంచినీటి ట్యాంక్ ని సర్పంచ్ ఎర్ర జగన్ ఎంపీటీసీ మంగ రవీందర్ తో కలిసి ప్రారంభించారు గ్రామానికి రామోజీ ఫౌండేషన్ చాలా సేవా దృక్పథంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారగారి బీరప్పపిఎసిఎస్ బ్యాంక్ వైస్ చైర్మన్ లక్ష్మణరావు.వార్డు సభ్యులు .రాజు లింగస్వామి .సునీత .జంగమ్మ మైసమ్మ .భాస్కర్ రావు మాజీ సర్పంచ్ .లక్ష్మయ్య. హనుమంతరావు కట్ట శీను గ్రామస్తులు అంజయ్య ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో అవినీతికి తావు లేదు: రామ్ మేఘవాల్

(మొదటి పేజీ తరువాయి)

కానీ మోదీ పాలనలో 3.5 కోట్లకు పైగా ఇండ్లు నిర్మించామని గుర్తు చేశారు. వీటితోపాటు దేశ వ్యాప్తంగా 11.72 కోట్ల టాయిలెట్లు నిర్మించామన్నారు.స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రధాని మోదీ స్వయంగా చీపురు పట్టుకుని క్లీనింగ్ మొదలు పెట్టారని అన్నారు. దేశంలోని రైల్వే స్టేషన్లు అధునాతనంగా తీర్చిదిద్దామన్నారు. గతంలో దుర్గంధభరితంగా ఉండేవన్నారు. దేశవ్యాప్తంగా జన్ ఔషధి మెడికల్ స్టోర్లు ఏర్పాటు చేశామన్నారు.. పాండిచ్చేరిలోనూ ఇలాంటివి తీసుకొచ్చామన్నారు. అది చూసి అక్కడి ప్రజలు 'మెడిసిన్' కోరుకోవడం లేదరి.. 'మోడీసన్' కావాలనుకుంటున్నారని అభివర్ణించారు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్.

## ప్రభుత్వం మెడలు వంచి దళిత బంధు తీసుకోవాలె: ఆర్ కృష్ణయ్య

(మొదటి పేజీ తరువాయి)

దళిత బంధు పథకాన్ని దళితులతో పాటు ఉప కులాల వారికి కూడా ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి దళిత బంధు తీసుకోవాలని ధ్వజమెత్తారు ఆర్ కృష్ణయ్య. రాష్ట్రంలో ఉప కులాలు పేదరికంలో ఉన్నాయని చెప్పిన కృష్ణయ్య.. రాజకీయ నేతలు ఓబీసీలను ఓట్ల కోసం వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. గురుకుల పాఠశాలల్లో ఎస్సీ ఉప కులాల పిల్లలకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆర్ కృష్ణయ్య. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం కూలిపోవడానికి ప్రధాన కారణం భూ కబ్జాలే అని పేర్కొన్నారాయన.

# గౌహతి నుండి న్యూ జల్పాయిగురిని కలిపే అస్సాం యొక్క మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించిన ప్రధాన మంత్రి









ఢిల్లీ: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అస్సాంలో తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ గౌహతి నుండి న్యూ జల్పైగురి గౌహతితో కలుపుతుంది . ఈ ప్రయాణానికి 5 గంటల 30 నిమిషాలు పడుతుంది. ప్రధాన మంత్రి 182 రూట్ కిలోమీటర్ల కొత్తగా విద్యుదీకరించిన సెక్షన్లను అంకితం చేశారు మరియు అస్సాంలోని లుమ్‌డింగ్‌లో కొత్తగా నిర్మించిన డీఎంయూ/ మెము షెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, మూడు అభివృద్ధి కార్యక్రమాలు సమిష్టిగా నిర్వహించడం ద్వారా ఈశాన్య రాష్ట్రాల అనుసంధానానికి ఈ రోజు చాలా గొప్ప రోజు అని ప్రధాన మంత్రి విశదీకరించారు. ఈశాన్య ఈ రోజు మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను సేవలను పొందుతోంది, ఇక్కడ పశ్చిమ బెంగాల్‌ను కలిపే మూడవ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. రెండవది, అస్సాం మరియు మేఘాలయలో సుమారు 425 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు విద్యుదీకరించబడ్డాయి. మరియు, మూడవది, అస్సాంలోని లుమ్‌డింగ్‌లో కొత్త DEMU/MEMU షెడ్ ప్రారంభించబడింది. ఈ మహత్తర సందర్భంలో అస్సాం, మేఘాలయ మరియు పశ్చిమ బెంగాల్‌తో పాటు మొత్తం ఈశాన్య రాష్ట్రాల పౌరులకు ప్రధాన మంత్రి అభినందనలు తెలిపారు.గౌహతి-న్యూ జల్‌పైగురి వందే భారత్ రైలు అస్సాం మరియు పశ్చిమ బెంగాల్ మధ్య శతాబ్దాల నాటి సంబంధాలను బలోపేతం చేస్తుందని ప్రధాన మంత్రి అన్నారు. ఇది ప్రయాణ సౌలభ్యాన్ని పెంచుతుంది మరియు విద్యార్థులకు భారీ ప్రయోజనాలను అందిస్తుందని పర్యాటకం మరియు వ్యాపారాలను వృద్ధి చేస్తూ ఉద్యోగ అవకాశాలను పెంచుతుందన్నారు . ఈ వందే భారత్ మా కామాఖ్య దేవాలయం, కాజిరంగా, మానస్ నేషనల్ పార్క్, పోబితోరా వన్యప్రాణుల అభయారణ్యంలకు కనెక్టివిటీని అందిస్తుందని ఆయన అన్నారు. ఇంకా, ఇది షిల్లాంగ్, మేఘాలయలోని చిరపుంజీ, అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్, పసిఘాట్‌లలో ప్రయాణ, పర్యాటక రంగాన్ని పెంపొందించనున్నట్లు ప్రధాన మంత్రి సూచించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్న 9 సంవత్సరాల కాలాన్ని వెలుగులోకి తెస్తూ, ఈ సంవత్సరాల్లో దేశం అనేక విజయాలు మరియు అపూర్వమైన అభివృద్ధిని కొత్త భారతదేశం వైపు చూసిందని ప్రధాని వ్యాఖ్యానించారు. స్వతంత్ర భారతదేశం యొక్క నూతనంగా ప్రారంభించబడిన అద్భుతమైన పార్లమెంట్ హౌస్‌ను ఆయన హైలైట్ చేశారు మరియు ఇది భారతదేశం యొక్క వేల సంవత్సరాల ప్రజాస్వామ్య చరిత్రను భవిష్యత్తులో దాని సంపన్న ప్రజాస్వామ్యంతో అనుసంధానం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వాల గురించి ప్రస్తావిస్తూ, 2014కి ముందు జరిగిన కుంభకోణాలు పేదలు మరియు అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రాలపై గరిష్ట ప్రభావం చూపిన అన్ని రికార్డులను బద్దలు కొట్టాయని ప్రధాని ఎత్తిచూపారు. "మా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చింది'', ఇళ్లు, మరుగుదొడ్లు, ట్యాప్డ్ వాటర్ కనెక్షన్లు, విద్యుత్, గ్యాస్ పైప్‌లైన్‌లు, ఎయిమ్స్ అభివృద్ధి, రోడ్లు, రైల్వేలు, ఎయిర్‌వేలు, ఎయిర్‌వేస్‌కు మౌలిక సదుపాయాల పెంపు వంటి వాటికి ఉదహరిస్తూ ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. జలమార్గాలు, పోర్టులు మరియు మొబైల్ కనెక్టివిటీ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేసిందని ఆయన చెప్పారు. మౌలిక సదుపాయాలు ప్రజల జీవితాలను సులభతరం చేస్తాయి, ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని మరియు అభివృద్ధికి ప్రాతిపదికగా మారుతాయని పేర్కొన్న ప్రధాన మంత్రి, భారత దేశంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ మౌలిక సదుపాయా లు, సమాజంలోని పేదలు, వెనుక బడిన, దళితులు, ఆదివాసీలు మరియు ఇతర అణగారిన వర్గాలను బలోపేతం చేస్తుంది మరియు శక్తివంతం చేస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. "మౌలిక సదుపాయాలు ప్రతి ఒక్కరికీ ఉన్నాయి మరియు ఇది వివక్ష చూపదు", ఈ రకమైన అభివృద్ధి సామాజిక న్యాయం మరియు లౌకికవాదం యొక్క స్వచ్ఛమైన రూపమని ఆయన చెప్పారు.మౌలిక సదుపాయాల కల్పన వల్ల తూర్పు మరియు ఈశాన్య భారత రాష్ట్రాలే అత్యధికంగా లబ్ధి పొందుతున్నాయని ప్రధాన మంత్రి అన్నారు. దశాబ్దాల తరబడి ఈశాన్య ప్రాంత ప్రజలు కనీస సౌకర్యాలు కూడా లేకుండా ఉండేవారని ఆయన అన్నారు. 9 సంవత్సరాల క్రితం వరకు విద్యుత్తు, టెలిఫోన్, మంచి రైలు రోడ్డు విమాన కనెక్టివిటీ లేని గ్రామాలు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఈశాన్య ప్రాంతాలకు చెందినవని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి ఈ ప్రాంతంలో రైలు కనెక్టివిటీని సేవా స్ఫూర్తితో పనికి ఉదాహరణగా అని పేర్కొన్నారు . ఈశాన్య ప్రాంతంలో రైలు కనెక్టివిటీ అనేది ప్రభుత్వ చేస్తున్న పనుల వేగం, వాటి స్థాయి మరియు ఉద్దేశ్యానికి ఒక నిదర్శనమని ప్రధాన మంత్రి అన్నారు. వలసరాజ్యాల కాలంలో కూడా అస్సాం, త్రిపుర మరియు బెంగాల్‌లు రైల్వేలతో అనుసంధానించబడినప్పటికీ, ఈ ప్రాంతంలోని సహజ వనరులను దోచుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా, ఈ ప్రాంతంలో రైల్వేల విస్తరణను పట్టించుకోలేదని చివరకు 2014 తర్వాత ప్రస్తుత ప్రభుత్వంపై ఆ భారం పడిందని అన్నారు ,ఈశాన్య ప్రాంత ప్రజల సున్నితత్వాలు మరియు సౌకర్యాలకు తాను అత్యధిక ప్రాధాన్యత ఇచ్చానని మోదీ అన్నారు. ఈ మార్పు విస్తృతంగా భావించబడింది, అన్నారాయన. 2014కి ముందు ఈశాన్య రాష్ట్రాలకు సగటు రైల్వే బడ్జెట్ 2500 కోట్ల రూపాయలుగా ఉందని, ఈ ఏడాది అది నాలుగు రెట్లు పెరిగి 10 వేల కోట్లకు పెరిగిందని ఆయన తెలియజేశారు. ఇప్పుడు మణిపూర్, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ మరియు సిక్కిం రాజధానులు దేశంలోని మిగిలిన ప్రాంతాలకు అనుసంధానించబడుతున్నాయి, "అతి త్వరలో ఈశాన్య రాజధాని నగరాలన్నీ బ్రాడ్ గేజ్ నెట్‌వర్క్‌తో అనుసంధానించబోతున్నాయి'', "ఒక లక్ష కోట్లు ఈ ప్రాజెక్టుల కోసం రూపాయలు ఖర్చు చేస్తున్నారని వివరించారు ప్రభుత్వ అభివృద్ధి పనుల స్థాయి మరియు వేగం అపూర్వమైనది'', ఈశాన్య ప్రాంతంలో మునుపటి కంటే మూడు రెట్లు వేగంతో కొత్త రైలు మార్గాలు వేయబడుతున్నాయని మరియు రైలు మార్గాల రెట్టింపు జరుగుతోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. మునుపటి కంటే 9 రెట్లు వేగంగా. రైలు మార్గాల డబ్లింగ్ కోసం గత 9 ఏళ్లలో పనులు ప్రారంభమయ్యాయని, ప్రభుత్వం అత్యంత వేగంగా సంతృప్తీకరణ దిశగా కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతంలోని అనేక మారుమూల ప్రాంతాలు రైల్వేలతో అనుసంధానం కావడానికి దారితీసిన అభివృద్ధి వేగానికి ప్రధాన మంత్రి ఘనత వహించారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత నాగాలాండ్‌కు రెండో రైల్వే స్టేషన్ వచ్చిందని ఆయన తెలియజేశారు. ఇప్పుడు, వందే భారత్ సెమీ హై-స్పీడ్ రైళ్లు మరియు తేజస్ ఎక్స్‌ప్రెస్‌లు ఒకప్పుడు తక్కువ వేగంతో ప్రయాణించగల నారో గేజ్ లైన్ ఉన్న దారిలోనే నడుస్తున్నాయని ప్రధాని చెప్పారు. పర్యాటకులకు కేంద్రంగా మారిన భారతీయ రైల్వేల విస్టా డోమ్ కోచ్‌లను గూర్చి ఆయన ప్రస్తావించారు. "భారతీయ రైల్వే అనేది వేగంతో పాటు ప్రజలకు హృదయాలను, సమాజాన్ని మరియు అవకాశాలను అనుసంధానించే మాధ్యమంగా మారింది", గౌహతి రైల్వే స్టేషన్‌లో మొదటి ట్రాన్స్‌జెండర్ ద్వారా నడపబడుతున్న టీ స్టాల్‌ను ప్రధానంగా ప్రస్తావించారు . సమాజం నుండి ఒక మంచి ప్రవర్తనను ఆశించే వారికి గౌరవప్రదమైన జీవితాన్ని అందించే ప్రయత్నమిదని ఆయన పేర్కొన్నారు. 'వన్ స్టేషన్ , వన్ ప్రోడక్ట్ పథకం కింద, ఈశాన్య ప్రాంతంలోని రైల్వే స్టేషన్‌లలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశామని, ఇది స్థానిక కళాకారులకు, కళాకారులకు మరియు కళాకారులకు కొత్త మార్కెట్‌ను అందించడానికి స్థానికులకు ప్రాధాన్యతనిస్తుందని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. ఈశాన్య ప్రాంతంలోని వందలాది స్టేషన్లలో వై ఫై సౌకర్యాలను అందించడాన్ని కూడా ఒక ఉదాహరణగా చెప్పాడు. "ఈ సున్నితత్వం మరియు వేగం కలయికతో మాత్రమే ఈశాన్య ప్రగతి పథంలో ముందుకు సాగుతుంది మరియు అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు . .

నేపథ్యం : అత్యాధునిక వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ ప్రాంత ప్రజలకు వేగంతో, సౌకర్యంగా ప్రయాణించే మార్గాలను అందిస్తుంది. ఇది ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని కూడా పెంచుతుంది. న్యూ జల్పాయిగురితో గౌహతిని కలుపుతూ, రెండు ప్రదేశాలను కలుపుతున్న ప్రస్తుత వేగవంతమైన రైలుతో పోల్చినప్పుడు, రైలు సుమారు గంట ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది. వందే భారత్ 5 గంటల 30 నిమిషాలలో ప్రయాణాన్ని కవర్ చేస్తుంది, ప్రస్తుత వేగవంతమైన రైలు అదే ప్రయాణాన్ని కవర్ చేయడానికి 6 గంటల 30 నిమిషాలు పడుతుంది. 182 రూట్ కిలోమీటర్ల మేర కొత్తగా విద్యుదీకరించిన సెక్షన్లను ప్రధాన మంత్రి అంకితం చేశారు. అధిక వేగంతో నడిచే రైళ్లు మరియు రైళ్ల నడుస్తున్న సమయం తగ్గడంతో కాలుష్య రహిత రవాణాను అందించడంలో ఇది సహాయ పడుతుంది. ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌తో నడిచే రైళ్లకు మేఘాలయలోకి ప్రవేశించడానికి ఇది తలుపులు తెరుస్తుంది. అస్సాంలోని లుమ్‌డింగ్‌లో కొత్తగా నిర్మించిన డెము /మెము షెడ్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఈ ప్రాంతంలో పనిచేస్తున్న డెము రేక్‌లను నిర్వహించడానికి ఈ కొత్త సదుపాయం సహాయకరంగా ఉంటుంది, ఇది మెరుగైన కార్యాచరణ సాధనకు దారి తీస్తుంది.

## నర్మెట పి.హెచ్.సి మరమ్మత్తు కు భూమి పూజ చేసిన యంపిపి నాయక్





హైదరాబాద్ మే 29 ప్రజాపాలన:నేషనల్ హెల్త్ మిషన్(ఎన్.హెచ్.ఎం) పద్దు కింద- హాస్పిటల్ మరమ్మతులు మరియు పునర్నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు స్థానిక వైద్యాధికారి తెలిపారు.జనగాం జిల్లా నర్మెట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిషత్ అధ్యక్షుడు టి.గోవర్ధన్ నాయక్ ఆద్వర్యంలో భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షుడు టి.గోవర్ధన్ నాయక్ మాట్లాడుతూ...సకాలంలో మరమ్మత్తు మరియు పునః నిర్మాణం పనులను పూర్తి చేసి ఆరోగ్య కేంద్రంను వినియోగం లోకి తీసుకుని రావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను మరియు కాంట్రాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో- ఆప్షన్ సభ్యుడు గౌస్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఖాజా మొయినుద్దీన్, స్థానిక సర్పంచ్ ఎ కమలాకర రెడ్డి, మచ్చుపహాడ్ గ్రామం సర్పంచ్ - రామిని శివరాజ్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కిషోర్ తాల్క, రవితేజ, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రదీప్, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సి. హెచ్. సురేష్ , స్టాఫ్ నర్సు సామ్రాజ్యం, శ్రీలత, ఆరోగ్య పర్యవేక్షణాధి కారి భాగ్యమ్మ , శ్రీనివాస్, ఎల్.టి మల్లయ్య, ఫార్మసిస్ట్ షరీఫ్, నాయకులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



హైదరాబాద్ 29 మే ప్రజాపాలన:సరూర్ నగర్ లో గత వారం రోజుల క్రితం అనారోగ్యం తొ చనిపోయిన బ్యాగరి సంగం మాజి అధ్యక్షులు మరియు తునికి రాధాకృష్ణ కుటుంబాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య పరామర్శించారు. సంగం మరియు రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నే శ్రీధర్ రావు,మాల ల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరం బాలకృష్ణ, న్యాయవాది పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల నియామక పరీక్షను రద్దు చేయాలి



మంచిర్యాల టౌన్, మే 29, ప్రజాపాలన: ఆశా వర్కర్స్ కు నియామక పరీక్ష ను రద్దు చేయాలని మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట సోమవారం రోజున ఆశాలు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు వైద్యం అందించే దిశగా ఆశ వర్కర్స్ ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజలకు మందులు సకాలంలో అందిస్తున్న ఆశాలు ప్రారంభం నుండి నేటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అన్ని ట్రేనింగ్ లు పూర్తి చేసి రికార్డు లు రాయడం టెస్టు చేయడం ఆన్లైన్ పనులు చేయడం జరుగుతుందని కరోనా మహమ్మారిని తరిమికొట్టే విధంగా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన ఆశా వర్కర్లు కు ఇప్పుడు ప్రభుత్వం పరీక్ష పెట్టి వాటిలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఆశాలకు సర్టిఫికెట్ ఇస్తామని లేకుంటే విధుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం చాలా దారుణం అని అన్నారు. ఆశాలకు నష్టం కల్గించే ఈ నిర్ణయన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమ్మక్క శోభ ఆశా మాట్లాడుతూ రాష్టం ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన ఆశాల సమస్యలు మాత్రం పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి నేటికి ఆశాల పై పని భారం మోపుతూ ఆశాలను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఉద్యోగ భద్రత పి ఆర్ సి ప్రమాద భీమా సౌకర్యం వంటి వి లేవని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెటనే స్పందించి ఆశాల సమస్యలు పరిష్కరించాలని ఆశాలకు పెట్టె నియామక పరీక్ష ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుష్ప సునీత పద్మ సుజాత స్వప్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపల్లె గ్రామంలో యాదవ సదస్సు



మంచిర్యాల టౌన్, మే 29, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా, చెన్నూర్ నియోజకవర్గంలో ని ఖాజీపల్లె గ్రామంలో యాదవ సదస్సు చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ బాల్క సుమన్ ఆదేశాల మేరకు సోమవారం రోజున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ అశోక్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రం వచ్చిన 10 సంవత్సరాల తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన సంక్షేమ పథకాలతో బంగారు బాటలో తెలంగాణ నడుస్తున్నదని అన్నారు. షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చెర్మన్ డాక్టర్ దుడిమెట్ల్ బాలరాజు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత ముఖ్య మంత్రి కెసిఆర్ గొల్ల కురుమల హార్థిక అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన గొర్రెలు పంపిణి కార్యక్రమం లో భాగంగా ఖాజీపల్లె గ్రామపంచాయతి లో 2017 నుండి 2018 వరకు 93 గొర్రెల యూనిట్స్ ముఖ్యమంత్రి కెసిఆర్ గొర్రెలు పంపిణి ద్వారా ఇవ్వడం జరిగిందని ఇప్పడివరకు గొర్రెలు 3800 గొర్రెపిల్లలతో కలిపి ఉమ్మడి గ్రామపంచాయతీని లో ఇప్పటివరకు 7253 గొర్రెలు ఉన్నాయి వాటితో గొల్ల కురులు అద్భుతంగా అభివృద్ధి చెందారు అని నాలుగున్నర ఏళ్లలోనే కాజిపల్లి గ్రామంలో అభివృద్ధిలో గత 70 ఏళ్ల కాలంలో ఏప్రభుత్వాలు చేయలేని పనిని చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బాల్క సుమన్ వచ్చాకే అభివృద్ధి అయింది అని అన్నారు. గ్రామ సర్పంచ్ దాడి తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఖాజీపల్లె గ్రామంలో రైతుబంధు 250 మందికి కల్యాణలక్ష్మి 21 మందికి 93 మంది గొల్ల కురుమ లకు గొర్రెలు పంపిణి రూ. 37 లక్షల సిసి రోడ్లు మాన ఊరు మనబడి కాంపౌండ్ కి రూ. 21 లక్ష లు స్మశాన వాటిక డంపింగ్ యాడ్ క్రీడా ప్రాంగణం కు రూ. 47 వేలు పల్లెప్రకృతివనం ఇలాంటి అభివృద్ధి పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు వచ్చే ఎలక్షన్లలో ప్రతిపక్ష జాతీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పడానికి గ్రామ ప్రజలు సిద్ధంగావున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మేడ రవీందర్ రెడ్డి దాడి రాజబాబు యాదవ్ దయ్యాల రాజయ్య అడువాల సత్యనారాయణ ముధుగిరి బిరేష్ దేవ మహంకాళి రాస నరేందర్ సమ్మయ్య ముదిగిరి బానేష్ పెద్ద బీరేష్ కుంటాల మల్లేష్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి: కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, మే29 (ప్రజాపాలన ప్రతినిధి): అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని ఈసీఐఎల్ చౌరస్తా నుండి కాప్రా సర్కిల్ మున్సిపల్ కార్యాలయం వరకు భారీగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణం అని అన్న రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో జాప్యం చేస్తూ పేద ప్రజలను తీవ్ర ఇబ్బంది గురి చేస్తుందని, రాష్ట్రంలో లక్షలాదిమంది పేద ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసమే దరఖాస్తు చేసుకుంటే ఇప్పుడు రాష్ట్రంలో నిర్మాణ దశలో కేవలం 50 వేల ఇండ్లు కూడా లేవని ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి ప్రభుత్వ వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు కేటాయించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనివక్షంలో న్యాయపరంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. అర్హులకు ఎందుకు కేటాయించలేదని ప్రభుత్వాన్ని రాగిడి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే కేటాయించిన ఇళ్లను లబ్దిదారులకు అందజేయడంలో జాప్యం ఎందుకని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం పేదలకు అందజేయనున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని విమర్శించారు. దీనివల్ల పేదలు అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించే వరకు ప్రభుత్వమే నెలకు రూ. 5వేల చొప్పును అద్దె చెల్లించాలని రాగిడి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు నాటకాలు అడుతు ప్రజలను ప్రజా సమస్యలను పక్క దారి పట్టించే విధంగా ప్రజలపై ప్రేమ ఉన్నట్లు నాటకాలాడు తున్నారని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ వెంటనే డబుల్ బెడ్ రూములు అందించని యెడల టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలతో కలసి భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, టిపిసిసి సెక్రటరీ పసుల ప్రభాకర్ రెడ్డి, రామిరెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున గౌడ్, మల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వంగటి సంజీవరెడ్డి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నెల్లుట్ల శీను గౌడ్ , చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సముద్రాల కృష్ణమూర్తి, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య, జలగం వెంకటేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు నీరజ రెడ్డి, టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి కృష్ణ, బొట్టు రాజేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సాయిబాబా, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జమీల బేగం, ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్, భాను గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ బి బ్లాక్ చైర్మన్ పన్నాల రాజు, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కప్పరసాయి గౌడ్, ఎండి రిజ్వాన్, ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బొల్లు వెంకటరెడ్డి, సేవాదళ్ నాయకులు ఫసియుద్దిన్, ఎన్ ఎస్ యు ఐ వినయ్, సందీప్ గౌడ్, సతీష్ యాదవ్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, బెల్లం శ్రీనివాస్, టిల్లు ముదిరాజ్, కోయిగూర బాలరాజ్ గౌడ్, గుడిసె సాయి గౌడ్, మెడికల్ షాప్ బాలరాజు గౌడ్, పంగా యాకయ్య, బి రమేష్, మల్లికార్జున్, శ్రీను, రాజు, జరిపోతుల మహేష్, విజయ్, మల్లేష్ యాదవ్, హిరాలాల్ నాయక్, ముస్తాక్ అహ్మద్, గౌస్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనార్టీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, మహేష్ నాయక్, కాప్రా ఎస్టీ సెల్ చైర్మన్ సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## జూన్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రిచే సమీకృత కలెక్టరేట్ ప్రారంభం

### ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్



మంచిర్యాల బ్యూరో, మే 29, ప్రజాపాలన :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల (కలెక్టరేట్) భవనాన్ని జూన్ 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ కలిసి సందర్శించి కలెక్టరేట్ భవనంలోని జిల్లా శాఖల కార్యాలయాలు, భవన ప్రాంగణం, గార్డెనింగ్ తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ జూన్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావుచే సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకే చోట అందించానే ఉద్దేశ్యంతో చేపట్టిన సమీకృత జిల్లా కలెక్టరేట్ ద్వారా ప్రజలకు సేవలు సులభతరం, వేగవంతం అవుతాయని తెలిపారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు నుండి 1 వేయి 658 కోట్ల రూపాయలతో చెన్నూర్ నియోజకవర్గంలోని దాదాపు 1 లక్ష ఎకరాలకు సాగునీరు అందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకం పనులకు శంఖుస్థాపన చేస్తారని, మందమర్రి మండలంలో సుమారు 500 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఆయిల్ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని, మంచిర్యాల అంతర్గాం మధ్య గోదావరి నదిపై 164 కోట్ల రూపాయలతో నిర్మించే వంతెన పనులతో పాటు వైద్య కళాశాల, ఆసుపత్రి పనులకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం 1 లక్ష పైచిలుకు మందితో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగకు హాజరై 2వ విడత గొర్రెల పంపిణీ, కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, ఇండ్ల పట్టాల పంపిణీ పథకాలను ప్రకటించనున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించి 9 సంఎలు పూర్తి చేసుకొని 10వ సం?లోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ప్రజలందరు సమిష్టిగా కలిసివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వీవోలను ముందస్తు అరెస్టు సరైనది కాదు



చేవెళ్ల మే 29, (ప్రజాపాలన):అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, వివో ఏ మండల అధ్యక్షురాలు కవితఅన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇందిరాపార్కువద్ద వీవోఏ ఐకేపీ మహాధర్నా కార్యక్రమానికి, చేవెళ్ల మండల వివో ఏలు బయలుదేరాకుండ చేవెళ్ల పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమాలకు భయపడి ముందస్తు అరెస్టు చేయించడం తగదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఉద్యమాలను అణచివేయాలని చూస్తున్నారని నియంత పాలన కొనసాగిస్తున్నారని ఉద్యమాలను ఎంత అనాచివేస్తే అంత ఉవ్వెత్తున పైకి లేస్తాయని అన్నారు ఉద్యమాలు, పోరాటాలు చేయకుండా తెలంగాణ రాష్ట్రం సాధించేవారు అని ప్రశ్నించారు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పోరాటాలను ఉద్యమాలను అణచివేయాలని చూడడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. వివో ఏ ఐకెపి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే రాబోయే రోజులలో కెసిఆర్ కు ఉద్యోగులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టరు పట్టుకున్న ఆర్ఐ భానుచందర్



మంచిర్యాల, మే 29, ప్రజాపాలన: మండలంలోని ధర్మారం గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నామని, మండల ఆర్ ఐ భానుచందర్ అన్నారు. సోమవారం మండలంలోని ధర్మారం తండా వద్ద అక్రమంగా రోడ్డు నుండి తరలిస్తున్న ఇసుక ట్రాక్టరును పట్టుకొని జన్నారం పోలిస్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు గోదావరి నది, అటవీ ప్రాంతం, వాగులు నుండి అక్రమంగా ఇసుక తీయకూడదని తెలియపరిచినప్పటికీ అక్రమదారుడు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్నారు. జన్నారం మండలంలో 40సిమెంట్ ఇటుక తయారీ కేంద్రాలు కలవని, వాటిని తయారు చేయడానికి ఈ అక్రమ ఇసుక రవాణా చేయడం జరుగుతుందన్నారు. జన్నారం మండలం కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఉండడం వలన ఇసుక తీయకూడదని తెలియపరచినప్పటికీ అధికారుల మాట వినకుండా ఇసుక రవాణా చేస్తున్నరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అనుమతి తీసుకొని గోదావరి నది, అటవీ ప్రాంతం, వాగుల, నుండి ఇసుకను తరలించాలన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 30, మే 2023

# తెలంగాణ అభివృద్ధికి దశాబ్ది

తెలంగాణపై ఆంధ్రా ప్రాంతం మధ్య సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ వివక్ష కారణంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం పురుడుపోసుకున్నది. ప్రత్యేక రాష్ట్రం కోసం చాలా కాలంగా ఉన్న ఆకాంక్ష ఉద్యమ రూపం సంతరించుకోవడంతో భారతదేశ 29వ రాష్ట్రంగా 2014, జూన్ 2న తెలంగాణ అవతరించింది. ప్రజల మద్దతును సమీకరించి మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో సమ్మిళిత అభివృద్ధి ఫలితంగా మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పారిశ్రామికావృద్ధిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పెట్టుబడులు, ఆర్థిక అవకాశాలకు మంచి గమ్యస్థానంగా తెలంగాణ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్నది. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి ప్రాముఖ్యాన్ని గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశపెట్టింది. రైతు కేంద్రీకృత కార్యక్రమాలైన రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు వంటివి అమలుచేసి వ్యవసాయరంగంలో సమూల మార్పులు తీసుకువచ్చింది. తద్వారా రోజువారీ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా రైతులకు భరోసానిచ్చింది. జల వనరుల నిర్వహణ, నీటిపారుదల ప్రాజెక్టులు, రైతు సం క్షేమ పథకాల ద్వారా రాష్ట్రం మెరుగైన వ్యవసాయ ఉత్పాదకతను సాధించింది. ఇది గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరిచింది. తెలంగాణ ప్రభుత్వం సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై తొలిదశలోనే దృష్టిసారించింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వంటి భారీ ప్రాజెక్టులు చేపట్టింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చి తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల్లో గణనీయమైన మార్పును తీసుకువచ్చింది. రాష్ట్రంలోని కుంట లు, చెరువుల పునరుద్ధరణకు తీసుకొచ్చిన మిషన్ కాకతీయ కార్యక్రమం, నీటి సంరక్షణ, భూగర్భ జలాల సమృద్ధికి సహాయ పడింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి తాగునీటిని అందించడం, నీటి కొరతను పరిష్కరించడం ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో మిషన్ భగీరథ కార్యక్రమం ఎంతో తోడ్పాటునందించింది. రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు-మన బడి' ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, విద్యలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నది. రాష్ట్రంలో ఉన్న 27 వేల పాఠశాలల్లో మొదటగా 7 వేల పాఠశాలల్లో అన్నిరకాల మౌలిక వసతులు, అంతర్జాతీయ సదుపాయాలుతో పునరుద్ధరించనున్నది. ఉన్నత విద్య కోసం అనేక కొత్త కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వృత్తిశిక్షణ సంస్థలను తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీఎస్‌సీహెచ్‌ఈ) ద్వారా రూపకల్పన చేసింది. విద్యలో నాణ్యతను మెరుగుపరిచేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న కృషి నూతన ఆవిష్కరణలకు దోహదపడింది. వ్యాపారాన్ని సులభతరం చేయడానికి పారిశ్రామిక అనుమతుల కోసం సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టంను తీసుకువచ్చింది. తెలంగాణలో పారిశ్రామిక వృద్ధికి ఇది విశేషమైన ఫలితాలనిచ్చింది. విభిన్న రంగాలలో జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తున్నది రాష్ట్రం. మంచి విధానాలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి వృద్ధి చెందడానికి అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించాయి. ఇది ఆర్థికవృద్ధిని పెంచడమే కాకుండా తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలను కూడా సృష్టించింది. 2013-14లో రాష్ట్ర ఏర్పాటు సమయంలో రూ.5.05 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2022-23 నాటికి రూ.13.27 లక్షల కోట్లకు పెరిగింది. పలు నివేదికల ప్రకారం తెలంగాణ జీఎస్‌డీపీ సగటు వార్షిక వృద్ధిరేటు 8.6 శాతంగా నమోదైంది. 2014-15 వార్షిక సంవత్సరంలో రూ 1,24,104 తో ఉన్న తలసరి ఆదాయం 2023 మార్చి 15 నాటికి ప్రస్తుత ధరల ప్రకారం రూ.3,08,732తో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉన్నది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ విడుదల చేసిన గణాంకాలు తెలంగాణ అభివృద్ధిని స్పష్టం చేస్తున్నాయికేంద్ర ప్రభుత్వం ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. కాళేశ్వరం లేదా పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదాను విస్మరించింది. తెలంగాణ రుణ పరిమితిని తగ్గించడంతో పాటు రుణాల తిరస్కరణకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నది. కేంద్ర-రాష్ట్ర సంబంధాలను రాజకీయం చేయడం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద సమస్యగా పరిణమించింది. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భారతదేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా అభివర్ణించారు. కానీ ప్రధాని నరేంద్రమోదీ తీరు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బ తీసేలా ఉన్నది. కేంద్రం ఫెడరల్ స్ఫూర్తిని ప్రోత్సహిస్తూ, రాజకీయాలకతీతంగా రాష్ట్రాలను తమ భవిష్యత్తు తాము నిర్ణయించుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నది. 'తెలంగాణ రాష్ట్రం సహేతుకం కాదు' అని కించపరిచే స్థాయి నుంచి తెలంగాణ అభివృద్ధి చెందిన రాష్ట్రం అనే స్థాయికి ఎదిగింది. దీనంతటికి కారణం కేసీఆర్ రాజకీయ చతురత, సుస్థిర పరిపాలనా విధానం. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు అన్ని వర్గాల అభిమానాన్ని చూరగొన్నాయి. అరవై ఏండ్ల తెలంగాణ ప్రజల గోసను దశాబ్దకాలంలో తీర్చిన కేసీఆర్ చిత్తశుద్ధి, దృఢసంకల్పం స్వర్ణ తెలంగాణకు నాంది పలుకుతున్నది.

# సంస్కరణలను ఆచరించి చూపిన కందుకూరి



వితంతువు వివాహం చేసుకోరాదనే చెడు సాంప్రదాయానికి వ్యతిరేకంగా స్త్రీల పునర్వివాహాలు చేయడానికి 1879 నుండి కంకణం కట్టుకున్న సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు.. ఎన్ని కష్టాలు, ఒడుదుడుకులు, ఛీత్కారాలు ఎదురైనా ధైర్యంగా వితంతువులకు పునర్వివాహాలు జరిపించాడు. వారి కోసం పునరావాస, శరణాలయాలు స్థాపించాడు. బాలికలకు ప్రత్యేకంగా రాజమండ్రిలో పాఠశాల స్థాపించి తెలుగునాట సంస్కరణోద్యమ 'వేగుచుక్క'గా వెలుగొందాడు. 1919 మే 27న మరణించిన కందుకూరి 104వ వర్ధంతిని పురస్కరించుకుని సంవత్సరం పొడవునా తెలుగునాట వివిధ కార్యక్రమాలు సాగుతున్నాయి. ఆయన జీవితాన్ని, స్త్రీజనోద్ధరణకు ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. నేడు మహిళల మీద దుర్మార్గపు హింస, అత్యాచారాలు, హత్యలు పెచ్చుమీరడం చూస్తున్నాం. ఇటువంటి రోజులలో మహిళల రక్షణకు పాటుపడేవారు ఎలాంటి తెగింపుతో ముందుకు సాగాలో కందుకూరి జీవితం నేర్పుతుంది. ఒకపక్క మార్కెట్ శక్తులు మహిళలను విలాస వస్తువుగా చూపిస్తున్నాయి. మరో వైపు మార్కెట్ శక్తులకు జీ హుజూర్ అంటున్న వారు మహిళలను మూఢత్వంతో మునిగిపోమని బోధిస్తున్నారు. ప్రేరేపిస్తున్నారు. తిథులు, వారాలు, నక్షత్రాలు, జాతకాల పేరుతో తిరోగమన భావజాలం పేట్రేగిపోతోంది. ఏమిటీ దారుణం? అనుకునే వారంతా వ్యక్తులుగా, సమూహాలుగా స్త్రీల మాన, ప్రాణ రక్షణకు కృషి చేయవలసి వుంది. మహిళలను మార్కెట్ సరుకుగా మారుస్తున్న కార్పొరేట్ అరాచకానికి, స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా కూడా జమిలి పోరాటం సాగాలి. అందుకు నేటికీ ప్రేరణ కలిగించేదిగా మనకు కందుకూరి వీరేశలింగం జీవితం స్ఫూర్తినిస్తుంది. రచనల ద్వారా తెలుగు భాష అభివృద్ధికి పాటుపడటం, మహిళా విద్య కోసం పాటుపడిన తీరు, వితంతు వివాహాల కోసం చేసిన ప్రయత్నాలు, అవినీతికి వ్యతిరేకంగా పత్రిక ద్వారా చేసిన ప్రయత్నం, ప్రేరణ కలిగిస్తూనే వుంటాయి.

**జీవిత సంగ్రహం...**

పసి బాలికలకు ముసలి వారితో వివాహాలు చేసే రోజులవి. భర్త చనిపోతే వితంతువులు మరలా పెళ్లి చేసుకోరాదనే మూఢాచారం అమలులో వున్న సాంఘిక పరిస్థితులలో కందుకూరి వీరేశలింగం 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో సుబ్బారాయుడు, పున్నమ్మ దంపతులకు జన్మించాడు. చిన్నప్పటి నుంచీ 'ఏక సంధాగ్రాహి'గా వుండేవాడు. బడిలో పాఠాలు ఒక్కసారి చదివితే కంఠతా వచ్చేసేవి. ఇంటిలో అటక మీద వున్న తాటాకు పుస్తకాలు తీసి చదివేవాడు. దాంతో తెలుగు మీద అభిమానం పెరిగింది. బడిలో చదువు, సత్ప్రవర్తనలో వీరేశలింగందే అగ్రస్థానం. అనేకసార్లు అధికారులు, పెద్దల నుండి బహుమతులు పొందాడు. మూడో ఫారం చదువు తుండగానే జబ్బు చేసింది. తిరిగి 5వ ఫారంలో అనారోగ్యం. కుటుంబ ఇబ్బందులతో కూడా హైస్కూలు విద్య పూర్తి చేసి కళాశాల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల పేరుతో చదువు మధ్యలో ఆపేయలేదు. తల్లిదండ్రులు వీరేశలింగం చదువును తాము ఎన్ని ఇబ్బందులతో వున్నా మాన్పించలేదు. వీరేశలింగానికి జబ్బు చేస్తే ఎవరో తన కుమారుడికి చేతబడి చేశారని భూతవైద్యుని పిలిపించి వైద్యం చేయించడానికి ప్రయత్నించింది ఆయన తల్లి. ఆ భూత వైద్యుడిని వీరేశలింగం వివిధ ప్రశ్నలు వేయడంతో భయపడి పారి పోయాడు. ఇంటికి వెళ్లాక అనారోగ్యం పాలయ్యాడు. పైగా వీరేశలింగం తనకే చేతబడి చేశాడని భయపడిపోయాడు. దీంతో వీరేశలింగం అతని ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి అతని ఆరోగ్యం కుదుటపర్చాడు. దెయ్యాలు, భూతాలు లేవంటూ వాదించేవాడు. తోటి వారితో సవాలు చేసి అర్ధరాత్రి, అమావాస్యనాడు శ్మశానానికి వెళ్లి తెల్లవారి మామూలుగానే వచ్చి ఒక్క దెయ్యం కూడా కనపడలేదని దెయ్యాల పేరుతో భయాలు అనవసరం అని ఆనాడే చాటి చెప్పాడు.

**వీరేశలింగానిదీ బాల్య వివాహమే**

వీరేశలింగానికి 13వ ఏట పట్టాభిరామయ్య ఏడేళ్ల కుమార్తె బావమ్మ లక్ష్మీరాజ్యంతో వివాహం జరిగింది. వారిద్దరూ తెలుగు నాట సంస్కరణోద్యమాలకు తోడ్పడ్డారు. వీరేశలింగం రాజమండ్రిలో ఒక సంవత్సరం పాటు ఉపాధ్యాయుడిగా పని చేశాడు. 1872వ సంవత్సరంలో కోరంగిలో ఇంగ్లీషు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగం లభించింది. అప్పటికే ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చింది. మూఢ నమ్మకాలు, ఆచారాలు మీద నమ్మకాలు మారిపోయాయి. కోరంగి స్కూలులో చేరటానికి అమావాస్యనాడు వెళ్లే ముహూర్తం నిర్ణయించుకున్నాడు. ఆ విధంగా భూమి, సూర్యుడు చుట్టు తిరగడం వల్ల ఏర్పడే సంవత్సరం లోని రోజులలో మంచి రోజులు, చెడు రోజులు అనే తేడాలు చూడడం మూఢత్వంగా చాటి చెప్పాడు. వితంతువు వివాహం చేసుకోరాదనే చెడు సాంప్రదాయానికి వ్యతిరేకంగా స్త్రీల పునర్వివాహాలు చేయడానికి 1879 నుండి కంకణం కట్టుకున్నాడు. అనేక కష్టాలు, వ్యతిరేకతలు, ఛీత్కారాలు ఎదురైనా ధైర్యంగా వితంతువులకు పునర్వివాహాలు జరిపించాడు. 1886లో రాజమండ్రి పురపాలక సంఘ సభ్యుడుగా, తరువాత పురపాలక సంఘ అధ్యక్షుడిగా పని చేశాడు. వితంతువుల పునరావాస, శరణాలయాలు స్థాపించాడు. బాలికలకు ప్రత్యేకంగా రాజమండ్రిలో పాఠశాల స్థాపించి తెలుగునాట సంస్కరణోద్యమ 'వేగుచుక్క'గా వెలుగొందాడు.

**సంఘసంస్కరణలు-వితంతు వివాహాలు**

మత సాంప్రదాయ కుటుంబానికి చెందిన వీరేశలింగం విద్యార్థి దశ లోనే ముఖానికి విభూది రేఖలు, మెడలో లింగకాయ తీసి వేశాడు. ఆ రకంగా మత చిహ్నాలను తొలగించుకోవడం ద్వారా ప్రారంభమైన సంస్కరణ కార్యక్రమం జీవితాంతం కొనసాగింది. 1874లో మిత్రులతో కలిసి సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రచారం చేసేందుకు 'వివేకవర్ధని' పత్రికను స్థాపించి తెలుగు ప్రజా సమాజంలో వున్న అవలక్షణాలను, అధికారుల లంచగొండితనాన్ని, మూఢాచారాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. రాజమండ్రిలో ఒక ప్రభుత్వ న్యాయవాది, జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు కలసి కోర్టును లంచాలశాలగా మార్చగా దానిపై తన పత్రికలో రాసి విచారణ జరిగేలా చేసి వారిని ఉద్యోగాల నుంచి తొలగించేలా చేశాడు. ఇతర అధికారుల లంచగొండితనానికి వ్యతిరేకంగా వార్తలు రాసి అనేకమంది వ్యతిరేకతను సైతం ధైర్యంగా ఎదుర్కొన్నాడు.

చిన్నప్పుడే పెళ్లయిన స్త్రీలు, భర్త చనిపోతే జీవితాంతం వితంతువుగానే పడి ఉండాల్సిందేననే దురాచారం అమలులో వుండేది. దీనిపై చలించిన వీరేశలింగం తన మిత్రులతో కలసి స్త్రీల పునర్వివాహాలను గూర్చి బహిరంగ సభల ద్వారా ప్రచారం చేశాడు. కేవలం ప్రచారం తోనే కృషిని పరిమితం చేయకుండా కార్యాచరణకు పూనుకున్నాడు. రాజమండ్రిలో మిత్రులతో కలసి 1878 సెప్టెంబరు 8న 'సంఘ సంస్కరణ' సమాజం స్థాపించాడు.

**మూఢాచారాలకు వ్యతిరేకంగా కృషి**

వీరేశలింగం స్త్రీ పునర్వివాహం కోసం జరిపిన కృషి, ప్రచారాలను మొదటి నుండి అనేక మంది వ్యతిరేకించారు. కొన్ని సందర్భాలలో మూరు?లు, వీరేశలింగంపై ప్రత్యక్ష దాడులకు సిద్ధపడిన సంఘటనలూ వున్నాయి. అనేక కష్టాలు, వ్యతిరేకతలు, ఛీత్కారాలు ఎదురయ్యాయి. అభ్యుదయ వాదులైన కొందరు విద్యార్థులు, యువకులు మాత్రం ఆయనకు తోడ్పడేవారు. ఒకసారి రాజమండ్రిలో వితంతువుల పునర్వివాహాలు శాస్త్ర విరుద్ధం కాదని ఉపన్యాసం ఇస్తుండగా కొందరు మూరు?లు దాడి చేయబోయారు. విద్యార్థులు వీరేశలింగాన్ని రక్షించారు. కాకినాడలో కూడా దాడి జరుగగా ఆనందాచార్యులనే సంస్కరణాభిలాషి తన బండిలో ఎక్కించుకొని కాపాడారు. వితంతు పునర్వివాహాలు గురించి ప్రజలలో బాగా స్పందన వచ్చింది. వధూవరుల కోసం రాత్రిళ్లు ప్రయాణాలు చేయడం, ఆడపిల్లలకు మగవేషాలు వేయడం, వాళ్లను ఎత్తుకొని మైళ్ల కొద్దీ నడవడం వంటి కష్టాలు పడ్డాడు. వీరేశలింగం తన ఇంటికి చేరిన వితంతువులను కాపాడి వివాహాలు చేశాడు. బంధువులు, మిత్రులు, అప్తులు వ్యతిరేకించినా ఇబ్బందులొచ్చినా ఏనాడూ **ఒక్కడుగు వెనక్కి వేయలేదు.**

వీరేశలింగం చేసిన మొదటి వితంతు పునర్వివాహం కృష్ణా జిల్లా రూపూడి గ్రామానికి చెందిన పన్నెండేళ్ల గౌరమ్మకు 22 ఏళ్ల గోగులపాటి శ్రీరాములుకు 1881 డిసెంబరు 11న రాజమండ్రిలో జరిపించాడు. వీరేశలింగానికి మొదట్లో సహాయకులుగా వున్నవారు కొందరు తరువాత దూరమయ్యారు. అయినా కార్యదీక్షతో కొద్ది సంవత్సరాల కాలంలోనే 112 వితంతు వివాహాలు జరిపించాడు. దీంతో దేశ నలుమూలల నుంచి ప్రశంసలు పొందాడు.

**మహిళా విద్య కోసం కృషి**

ఈ విధంగా స్త్రీ పునర్వివాహాల గురించి ఉద్యమం నిర్వహిస్తూనే స్త్రీ విద్య కోసం బాలికల పాఠశాల నిర్మించడం, రాత్రి పాఠశాలలు నిర్వహించడం వంటివి చేశాడు. ఆయన జీవితాంతం స్త్రీల అభ్యున్నతి కోసం పాటుపడ్డాడు. మెడలో జంధ్యాన్ని పీకి పారేసిన, అమావాస్యనాడు ఉద్యోగంలో చేరాడు, అగ్ర వర్ణాలకు మాత్రమే చదువు పరిమితంగా చెప్పే పంతుళ్ల స్థానంలో అందరికీ అందులోనూ ఆడపిల్లల కోసం స్కూలు ఏర్పాటు చేశాడు. నేడు సమాజంలో పెరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, వరకట్న హత్యలు వంటి సామాజిక రుగ్మతలపై కందుకూరిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత, అభ్యుదయవాదులు కలసి కట్టుగా పోరాడాల్సిన అవసరముంది. ఇదే ఆ మహనీయునికి మనం అర్పించే నిజమైన నివాళి.

## కాల జ్ఞానం

ఎన్నేళ్ళు ఎన్ని ఎన్నికలు జరిపినా
ఏ కార్పొరేట్ల పార్టీ అధికారం చేపట్టినా
కష్టజీవుల కడుపు సంచిని సగం కత్తిరించి
సగానికే 'సంక్షేమం' లేపనం రాశారు
అమ్మ భారతికి అబద్ధాల హారతులిస్తూ
గద్దెలన్నీ పెట్టుబడులకు కాపలాలు కాశాయి
నిజాలను ఎంత లోతులో పాతి పెట్టినా
అవి మొలకెత్తకుండా ఎంత కాలం
ఆపగలరు?
నిజం ... నిజమే చెబుతున్నా
ఎన్ని అరచేతులు అడ్డుపెట్టినా
కలకాలం సాగదు
ఈ పెట్టుబడుల కోలాటం
పండరి భజనల కులుకు నృత్యం

కాలం కడుపు
సోషలిజాన్ని ప్రసవించిన రోజు
కష్టజీవులు కిరీటాలతో వస్తారు
వృత్తిదారులు కొత్త దుస్తులు ధరిస్తారు



మధ్య తరగతి
మంగళ వాయిద్యాలు వాయిస్తుంది
వ్యాపార వర్గాలు
పూల రథాలతో స్వాగతిస్తాయి
ఇది తట్టుకోలేక కార్పొరేట్లు
కత్తులతో తలలు నరుక్కు చస్తారు
సూర్యుడు మండే ఎండతో
తెగిపడిన తలలకు చితులు వెలిగిస్తాడు
కాలం దొర్లి కొత్త వ్యవస్థలో కొలువు
దీరుతుంది

**- ఉన్నం వెంకటేశ్వర్లు**

## రన్నింగ్ బూట్లు

సూర్యుడొచ్చే పొద్దుకే
కొట్టంలోని ఎద్దులకు కాడిమాకు
పెట్టినట్లు
మమ్మల్ని నీ పాదాలకు తొడిగితివి
మీ నాన్న నాగలిసాలు దున్నినట్టు
మైదానమంతా నాలుగు చుట్లు
పరిగెత్తితివి
వరిమడిలో బురద చిట్లకుండా
ఎద్దు తోకను పగ్గానికి ముడివేసినట్టు
మైదానంలో కాళ్ళల్లోకి ఇసుకెళ్ళకుండా
సాక్సులు తొడిగి లేసులతో బిగించి
కట్టితివి
మసక మసక చీకటి ఉండంగనే
మీ నాన్న పొలంలో కష్టపడుతాడు
లక్ష్యం కోసం నీవు పరుగులు
పెడుతుంటావు
ఆకలి పోరాటం మీ నాన్నది
ఉద్యోగంకై ఆఖరి పోరాటం నీది
ఒడ్డుచెక్కి చమట చిందిస్తున్న మీ నాన్న
వలే
శరీరాన్ని హూనం చేసన్తా చమట
చిందిస్తావు
వరిమడిలో చమటచుక్క సంద్రమై మెరిస్తే
మైదానంలో చమటచుక్కే ప్రతిబింబమై
నిలిచే

సేద్యం చేసే రైతుకు, దుక్కి దున్నే
ఎద్దులకు విరామం లేనట్టు
మాకు నీకు విరామముండదు
పరుగుపందెంలో విజయం సాధించే వరకు
రైతుకు తోడుగా ఎద్దులున్నట్టు
నీకు తోడుగా మేమున్నామంటూ
ధ్యానం చేస్తే మానసిక శక్తి లభించినట్టు
పరుగెడుతుంటే శారీరక దృఢత్వం
లభిస్తుందని
పెండలాడే నన్ను పరుగెత్తిస్తున్నాయి
నా రన్నింగ్ బూట్లు

**ఎజ్జు మల్లయ్య**

## రాజధాని ప్రాంతంలో కృష్ణాయపాలెం లేఔట్ నందు ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆర్కే...



మంగళగిరి ప్రజాపాలన ప్రతినిధి : రాజధాని ప్రాంతం కృష్ణాయపాలెం లే అవుట్ నందు ఈరోజు మధ్యాహ్నం 4.00 గంటలకు చిర్రావురూ, గుండిమెడ, ప్రాతూరు, కొలనుకొండ సచివాలయాల పరిధిలో 435 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆర్కే ఇళ్ళ పట్టాలను అందజేశారు. లబ్ధిదారులు గత ఎన్నో సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నామని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు దయతో ఈరోజు తమకు సొంత ఇల్లు కల నెరవేరుతుందని సీఎం కు, ఎమ్మెల్యే ఆర్కే కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు స్ఫూర్తిని నింపాయి: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మే 29, ప్రజాపాలన : విశ్వ విఖ్యాత, నట సార్వభౌమ, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ప్రజల్లో స్ఫూర్తిని నింపాయని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అన్నారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, గ్రామ గ్రామాన వాడవాడలా శత జయంతి వేడుకలు నిర్వహించిన తీరు అమోఘమ న్నారు. ఆరు మండలాలోని, అన్ని గ్రామాలలో కనీ వినీ ఎరుగని రీతిలో, అంబరాన్నంటేలా నిర్వహించడం గొప్ప అనుభూతి అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో, అన్ని కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలన్నారు. సమైక్యంగా అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకల్లో పా ల్గొనడం శుభ పరిణామం అన్నారు. ఈ వేడుకలను అత్యద్భుతంగా నిర్వహించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎన్టీఆర్ అభిమాను లకు, సహకరించిన వారికి, ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు ప్రజల గుండె చప్పుడని కొనియాడారు. ప్రజలందరి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న ఏకైక వ్యక్తి అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రానున్న రోజుల్లో, ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం, సర్వతోముఖాభివృద్ధికి, ప్రతి ఒక్కరు పనిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తెలుగువారి పౌరుషాన్ని ప్రపంచ నలుమూలలా చాటిన, ఎన్టీఆర్ అందరికీ ఆదర్శం అన్నారు. ఆయన బాటలో నడుస్తున్న చంద్రబాబుకు అండ గా ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్త రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి శంఖారావం పూరించాలన్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు తెలుగు ప్రజల్లో ఉత్తేజాన్ని, చైతన్యాన్ని తీసుకు వచ్చాయన్నారు. శత జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు మహిళల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



నూజివీడు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తిలో భాగంగా మహిళాభివృద్ధికి చంద్రబాబు మేనిఫెస్టోలో హామీలు ఇచ్చిన నేపథ్యంలో టిడిపి కార్యాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో జిల్లా స్థాయిలో మహిళలకు ఉచిత ప్రయాణం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 మంజూరు చేయడం, తల్లికి వందనం పథకం కింద పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి 15000 మంజూరు, దీపం పథకంలో భాగంగా ప్రతి ఆడపడుచుకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారం నిరోధక చట్టం తరహాలో బీసీ వర్గాల వారిపై దాడులు అత్యాచారం నిరోధానికి బీసీల రక్షణ చట్టం, బీసీల అభివృద్ధికి ఏం చేయాలో పార్టీలో అంతర్గతంగా చర్చించి ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తెలుగు మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి, 12 వార్డ్ కౌన్సిలర్ తిరుమలశెట్టి సాధన లక్ష్మి స్రవంతి, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ నాయకురాలు గొల్లు దుర్గాదేవి, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు యనమందల సృజనా చౌదరి, రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు ముద్రగోల్ల జయలక్ష్మి, నూజివీడు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు పర్వతనేని పుష్ప లత గారు, తెలుగు మహిళలు పద్మ శ్రీ గారు, దేరంగుల పద్మా, నాగమణి, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గళమెత్తిన జర్నలిస్టులు



నూజివీడు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టులు నిరసన గళం ఎత్తారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. "జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, జర్నలిస్టులకు ప్రభుత్వమే గృహ నిర్మాణాలు చేయాలి, జర్నలిస్ట్ కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించాలి" అని పాత్రికేయులు నినాదించారు. అనంతరం సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నూజివీడు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి అలి అబ్బాస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సమస్యలు పరిష్కారం కాక జర్నలిస్టులు సతమతమవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఫోర్త్ ఎస్టేట్ గా సమాజంలో గుర్తింపు పొందిన పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు, గృహ నిర్మాణాలు అందిస్తామని చెప్పడమే కానీ చేసింది లేదన్నారు. ఇప్పటికైనా ఆ వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలన్నారు. మేనేజ్మెంట్ సూచించిన జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేయాలని, జిల్లాల పునర్విభజన నేపథ్యంలో గందరగోళం ఏర్పడకుండా ప్రతి జర్నలిస్టుకి రాష్ట్రస్థాయి ఆర్టీసీ ఉచిత బస్సు పాస్, రైల్వే పాసులను అందించాలని డిమాండ్ చేశారు. ఏ విధమైన వేతనాలు తీసుకోకుండా సామాజిక స్పృహతో ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు. పూర్తిగా నిర్లక్ష్యానికి గురైతే రాబోవు కాలంలో పాత్రికేయులు ఉండబోరని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయులపై జరుగుతున్న దాడులలో సుప్రీంకోర్టు సూచనల మేరకు దోషలపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ కోశాధికారి అబ్బదాసరి వసంతరావు, పోలిమెట్ల జాన్ ప్రకాష్, కసుకుర్తి నాగార్జున చౌదరి, కంభం రవిశేఖర్, రవికాంత్, రుద్రపాటి ప్రసాద్, మాపర్తి జీవన్ ప్రసాద్, బ్రహ్మం, కుమార్, రమేష్, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

## వేంపాడు భూములలో సాగుదారులకు హక్కు కల్పించాలి



నూజివీడు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: జీవో నెంబర్ 79, 102 లను రద్దు చేయాలని సిపిఎం అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో నూజివీడులోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణములో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ దొడ్డిదారిన ప్రభుత్వం తెచ్చిన జీవోలను రద్దుచేసి, ఎండోమెంట్ అధికారుల నిరంకుశ ధోరణి, వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. వేంపాడు భూములలో సాగుదారులకు హక్కులు కల్పించాలన్నారు. గడచిన 80 ఏళ్లుగా వేంపాడు ఈనాం భూములను నమ్ముకొని సాగు చేస్తున్న సన్న, చిన్న కారు రైతాంగాన్ని ఎండోమెంట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిస్థాయిలో మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేంపాడు భూములకు సంబంధించి అధికారులు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. పేదల సాగులో ఉన్న 3356 ఎకరాల భూమికి దేవస్థానానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కొందరు స్వార్థపరులు, అధికారులు కుమ్మక్కై బక్క చిక్కిన రైతన్నలను నిలువునా మోసగిస్తున్నారని వివరించారు. రెవెన్యూ, ఎండోమెంట్, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదికపై వేంపాడు భూముల సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరంతరాయంగా చర్చలు కొనసాగించాలన్నారు. అప్పుడే నిజానిజాలు బహిర్గతం అవుతాయని, కోర్టు తీర్పులను పూర్తిగా అర్థం చేసుకొని అమలు పరచాలన్నారు. కోర్టు తీర్పులకు సైతం వక్ర భాష్యం చెబుతూ ఉన్నతాధికారులను సైతం పక్కదారి పట్టిస్తున్నారని వాపోయారు. సాగులో ఉన్న నిజమైన పేద రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రైతన్నలకు భూ హక్కులు కల్పించే వరకు వివిధ దశలలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ భూములను నమ్ముకుని దశాబ్దాలుగా 200 కు పైగా స్థానిక కుటుంబాలు జీవిస్తున్నాయని, వారికి అన్యాయం జరిగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామంటూ హెచ్చరించారు. ఈ ఆందోళనలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలందరి చల్లని దీవెనలతో దిగ్విజయంగా నాలుగేళ్ల పాలన: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

### బీఆర్టీఎస్ రోడ్డు నుంచి కండ్రిక వరకు సాగిన భారీ బైక్ ర్యాలీ




విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటికప్పుడు రెట్టింపు చేసుకుంటూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. చారిత్రాత్మక విజయంతో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం బీఆర్టీఎస్ రోడ్డులోని గాయత్రీ కన్వెన్షన్ సెంటర్ నుంచి కండ్రిక వరకు పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసంద్రంగా సాగిన ర్యాలీ ఆసాంతం జైజగన్ – జైజై జగన్ నినాదాలతో హోరెత్తింది. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే నిజమైన సంక్షేమం, అభివృద్ధి అని శాసనసభ వేదికగా చెప్పడమే కాకుండా, ఆ దిశగా చర్యలు చేపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పాలనలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నూతన విధానాలకు శ్రీకారం చుడుతూ ముందుకు సాగుతోందని చెప్పారు. అన్ని రంగాల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జన్మభూమి కమిటీలు వంటి అవినీతి వ్యవస్థలను కాకుండా వాలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు పారదర్శకంగా పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు 98 శాతానికి పైగా హామీలను అమలు చేయడంతో పాటుగా.. మేనిఫెస్టోలో పేర్కొనని మరెన్నో హామీలను అమలు చేశామన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకనుగుణంగా వారి అభ్యున్నతికి అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతిఆయోగ్ సైతం ప్రశంసించడం జరిగిందన్నారు. ఇలా చెప్పిందల్లా చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాంటి నాయకుడు తమకు ముఖ్యమంత్రిగా లభించినందుకు రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని.. జననేత నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనసారా దీవిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పాలన చిరకాలం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్ని కుయుక్తులు పన్నినా 2024 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయమని ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి, కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, బాలి గోవింద్, కొంగితల లక్ష్మీపతి, యరగొర్ల తిరుపతమ్మ, కుక్కల అనిత, నాయకులు అలంపూర్ విజయ్, ఆత్మకూరు సురేష్, ఒగ్గు విక్కీ, వెన్నం రత్నారావు, హఫీజుల్లా, బంకా భాస్కర్, బత్తుల దుర్గారావు, బెవర నారాయణ, ఉమ్మడి వెంకట్రావు, కనపర్తి కొండా, పెనుమత్స సత్యం, ఇసరపు రాజా రమేష్, గుండె సుందర్ పాల్, ఒగ్గు గవాస్కర్, నందెపు సురేష్, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, ఉద్దంటి సురేష్, కాళ్ళ ఆదినారాయణ, బెజ్జం రవి, మేడేపల్లి ఝాన్సీ, ఎస్.కె ఇస్మాయిల్, అక్బర్, కురిటి శివ, నాయక్, తోపుల వరలక్ష్మి, బాజీ, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన పాత్రికేయుడు చంద్రశేఖర్



నూజివీడు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గ పరిధిలోనిఆగిరిపల్లిలో గుండెపోటుతో మృతి చెందిన పాత్రికేయుడు ఏ చంద్రశేఖర్ కు సోమవారం పలువురు ఘన నివాళి అర్పించారు. నూజివీడు పాత్రికేయులు చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలవేసి మృతునికి సంతాపం తెలియజేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సుంకర శ్రీనివాస్, రుద్రపాటి ప్రసాద్, కసుకుర్తి నాగార్జున చౌదరి, పొలిమెట్ల జాన్ ప్రకాష్, మాపర్తి జీవన్ ప్రసాద్, రవికాంత్, రామకృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సెమినార్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే. 29: ప్రభుత్వ నాలుగేళ్ల పరిపాలన – తీరు తెన్నులు పై స్థానిక సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయం లో మంగళవారం (30.05.2023) 10 గంటలకు సెమినార్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కొమ్మినేని శ్రీనివాన రావు ఒక ప్రకటనలో తెలిపారు. వై.ఎస్. జగన్ మోహన రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 2019 మే నెల 30 వ తేదీన ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆ ప్రకటనలో ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన పరిపాలనా సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు పేదలకు అందడం మొదలై నాలుగేళ్లు పూర్తయ్యాయని ఆయన అన్నారు. ఈ పరిస్థితుల పై విశ్లేషణకు మేధావులు, జర్నలిస్టులతో "రౌండ్ టేబుల్ సెమినార్ " నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సెమినార్ లో అధికార భాషా కమిటీ చైర్మన్ పి. విజయ బాబు, ఆంధ్రా కళాశాల రిటైర్డ్ లెక్చరర్ ప్రొఫెసర్ ఎం.సి.దాస్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈ. శ్రీనివాస రెడ్డి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగ అధిపతి డా. జి. అనిత, సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతి రావు, వి.వి.ఆర్. కృష్ణం రాజు, కె.బి.జి. తిలక్, ఎన్.టి.వి. సీనియర్ జర్నలిస్ట్ రెహనా బేగం, దూర దర్శన్ న్యూస్ ప్రెజెంటర్ లక్ష్మి పోరంకి, సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర తిలక్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు..

## అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు: జస్టిస్ కాంతారావు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి : పలుమార్లు హెచ్చరించినప్పటికీ రాష్ట్రంలోని విద్యాసంస్థలు తమ తీరు మార్చుకోవడం లేదని పాఠశాల విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఆర్. కాంతారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు, ఉద్యోగులకు జీతాలు చెల్లించే విషయంలో కమిషన్ మరియు ప్రభుత్వం ఇది వరకే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అయినా ఇంకా ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో ఆన్లైన్ క్లాసులు ప్రారంభించిన కొన్ని విద్యాసంస్థలు అధిక ఫీజు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఆన్లైన్ క్లాసులకు అనుమతి ఇచ్చినంత మాత్రాన ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేసుకోమని చెప్పినట్లు కాదని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలు తప్పనిసరిగా గత సంవత్సరం ట్యూషన్ ఫీజు మాత్రమే కట్టించుకోవాలని తెలిపారు. అది కూడా వాయిదాల్లో చెల్లించే అవకాశాన్ని తల్లిదండ్రులకు ఇవ్వాలని జస్టిస్. కాంతారావు స్పష్టం చేశారు. దీనికి అదనంగా ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని హెచ్చరించారు. మరోవైపు మార్చి నెల నుంచి ఈ ప్రైవేటు విద్యాసంస్థలు ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని మౌఖిక ఆదేశాలతో ఉద్యోగాల నుంచి తొలగించినట్లు, జీతాలు ఇవ్వట్లేదని ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. తక్షణమే సిబ్బందికి జీతాలు అందించాలని, తొలగించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. దీన్ని బేఖాతరు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి ఈ ఓ లు, ఆర్జేడీ లు, ఆర్ ఐ వో లు తమ పరిధిలో తల్లిదండ్రులతో, ప్రైవేట్ ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న, ఉద్యోగులకు జీతాలు ఇవ్వని విద్యాసంస్థలను గుర్తించాలని ఆయన సూచించారు. తమ స్థాయిలో సమస్యల పరిష్కారానికి ఒక హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉల్లంఘనలకు పాల్పడిన విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రైవేటు ఉపాధ్యాయులు తమ సమస్యలను నేరుగా రాష్ట్ర పాఠశాల విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ కు కూడా తెలియ చేయవచ్చని జస్టిస్ కాంతారావు వెల్లడించారు. 9150381111 కు ఫోన్ ద్వారా (ఫోన్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ప్రభుత్వ పని దినాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుంది), apsermc2020@gmail.comకు ఈ – మెయిల్ ద్వారా, www.apsermc.ap.gov.in పోర్టల్ లో గ్రీవెన్స్ అనే లింక్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## తాటిచెట్టు పై నుండి కిందపడి గీత కార్మికునికి గాయాలు



శంకరపట్నం మే 29. ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన గొడిశాల వెంకటేష్ అనే గీత కార్మికుడు సోమవారం ఉదయం తాడిచెట్టు ఎక్కుతుండగా సగం తాడి చెట్టు చేరుకొని అక్కడి నుండి ప్రమాదవశాత్తు కాలు జారీ పైనుండి కింద పడి తీవ్ర గాయలయ్యాయి. ఇధి గమనించిన తోటి గీత కార్మికులు వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేశారు. హుటాహుటిన చికిత్స నిమిత్తం హుజురాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు పరీక్షించి ఎడమ చేయి మణికట్టు భాగంలో విరిగిందని, శస్త్ర చికిత్స చేయాలని అనంతరం రెండు నెలల విశ్రాంతి అవసరమని సూచించారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం




శంకరపట్నం మే 29 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలంలోని కన్నాపూర్, మొలంగూర్ గ్రామాల్లోని రైతు వేదికలలో సోమవారం మండల వ్యవసాయ అధికారి ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి మంజువాణి మాట్లాడుతూ 5 ఎకరాల పైన భూమి కలిగిన రైతులు కనీసం రెండు ఎకరాల్లో ఖచ్చితంగా ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలని, ఒక ఎకరా ఆయిల్ ఫామ్ సాగుకి 57 మొక్కలు అవసరమవుతాయని, దిగుబడి నాలుగో సంవత్సరం నుండి మొదలవుతుందని ఇలా 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని రైతుకు మంచి లాభదాయకంగా ఉంటుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప పండుగ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



ఇబ్రహీంపట్నం మే తేది 29 ప్రజాపాలన ప్రతినిధి : మంచాల మండలం పరిధిలోని లోయపల్లి చింతపట్ల గ్రామాల్లో జరిగిన శ్రీ శ్రీ శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవ%శీ% బొడ్రాయి పండగకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య జిల్లా రైతు బంధు అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రవల చంద్రయ్య మంచాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్, యాచారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్, ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష, ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య, గొరిగే మల్లేష్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కోశిక ఐలయ్య మార్కెట్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కోరే జంగయ్య, చేగురి వెంకటేష్, దన్నే రాజు, కాలే గణేష్ , డైరెక్టర్లు మంగా వెంకటేష్ , నారి యాదయ్య, మహమ్మద్ జానీ పాషా, కిరణప్ప, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బద్రీనాథ్ గుప్తా, జానయ్య గౌడ్ ,బొట్టు ప్రవీణ్, చిందం జంగయ్య, మహేందర్ యాదవ్, కేశవ, బాబులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ 5వ డివిజన్ కు బస్సు సర్వీసులను పున:ప్రారంభించాలని వినతి



మేడిపల్లి, మే29 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్కు బస్సు సర్వీసులను పున:ప్రారంభించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి సోమవారంనాడు బస్ భవన్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఐపీఎస్ వీసీ సజ్జనార్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 5వ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న బస్సు సమస్యల గురించి సజ్జనార్ కు కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి వివరించారు. వెంటనే స్పందించిన సజ్జనార్ అధికారులను పిలిచి బోడుప్పల్ 5వ డివిజన్ కు బస్సు సర్వీసులను పున: ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి సజ్జనార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పబ్బు సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనపురం గ్రామంలో ఘనంగా హతే సే హత్ జోడో అభియాన్ యాత్ర



ఘట్కేసర్,ప్రజాపాలన ప్రతినిధి: AICC మరియు TPCC ఆదేశానుసారం మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఘట్కేసర్ మండలం ఘనాపుర్ గ్రామం పంచాయతీ పరిధిలోని ఘణపురం గ్రామం ,పవర్ గ్రిడ్ కాలనీ, లింగాపురం గ్రామం, ఫకీర్ టేక్య తండా, మోడి బిల్డర్స్ కాలనీలలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం B బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈ ఈరోజు హాత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, మేడ్చల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ శ్రీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు, టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కో– ఆర్డినేటర్ శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు హాజరై యాత్ర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ జోడోయాత్ర కార్యక్రమం లో ఘనపురం సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, ఎంపిటిసి గట్టగళ్ళ రవి, ఉపసర్పంచ్ వేముల పరమేష్ గౌడ్, శామీర్ పేట, తూంకుంట, పోచారం, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ గౌడ్, భీమిడి జైపాల్ రెడ్డి , సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి రవి, జిల్లా నాయకులు గౌడవెల్లి బాల్ రెడ్డి,కట్ట జనార్ధన్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ లు నానావత్ రూప్ సింగ్ నాయక్, వేముల మమతా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వేముల సత్తయ్య గౌడ్, మాజీ డిపిసి సభ్యులు నల్లగారి భానుప్రకాష్, టిపిసిసి మహిళా కార్యదర్శి సగ్గు అనిత, గణపురం గ్రామ శాఖ అధ్యక్షులు వేముల రాజు గౌడ్ , మేడ్చల్ ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్ , ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు కుర్రి మహేష్,ఘట్కేసర్ బిసి సెల్ అధ్యక్షులు మెట్టు రమేష్, ఘట్కేసర్ మండల, పోచారం మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగులాపల్లి శ్రీనివాస్, ఎర్ర రాజు, ఘట్కేసర్ మండల, పోచారం మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు బర్ల అనిత,ఎర్ర మాధవి , మేడ్చల్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సల్ల వెంకటేష్ యాదవ్, ఘట్కేసర్ మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షులు నానావత్ శివాజీ నాయక్ రమేష్, వార్డు సభ్యులు చిలుకూరి భాస్కర్, వేముల పద్మ మహేశ్వర్, వేముల శోభ, వేముల శ్వేత, కో ఆప్షన్ సభ్యులు పైలా లతా జంగారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వేముల లక్ష్మయ్య గౌడ్, గుర్జకుంట నరసింహ, ఘట్కేసర్ మున్సిపల్ నాయకులు నాయకులు ఉల్లి ఆంజనేయులు, రాజారత్నం, రహమాన్ , నర్సింగ్ రావు , గణపురం నేతాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల అభిషేక్ గౌడ్, సీనియర్ నాయకులు , వేముల పరమేష్ గౌడ్, వేముల కేశవనాదం గౌడ్, గడ్డం శ్రీను, బోనకుర్తి హనుమంతు గౌడ్ మరియు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు పోరాటం ఆపేది లేదు

### పగడాల యాదయ్య సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు



ఇబ్రహింపట్నం మే తేది 29 ప్రజాపాలన ప్రతినిధి: సిపిఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఇళ్ల స్థలాల కోసం ఇటీవల దరఖాస్తులు చేసుకున్న అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తుర్కయంజాల్ లోని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం సూపరింటెండెంట్ శ్రీమతి జ్యోతి గారికి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తుర్కయంజాల్ సిపిఎం మున్సిపల్ కన్వీనర్ డి కిషన్ అధ్యక్షతన జరిగిన ధర్నాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య గారు మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపల్ ప్రాంతంలో అనేక గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేక వేలాది మంది ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పేదలు ఇదే ఆర్డిఓ కార్యాలయంలో సుమారు 4000 మంది దరఖాస్తులు చేసుకున్నారని ఇంకా అనేకమంది దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఇటువంటి నిరుపేదలను గుర్తించి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వం రెవెన్యూ సర్వ భూములలో ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను డైరెక్ట్ గా హెచ్ఎండిఏ పేరుతో ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ చేసి పెద్దలకు కట్టబెడుతుందని నిరుపేదలకు జాగల అడిగితే భూములు లేవు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సమస్య తీవ్రతను గుర్తించి అర్హులైన ప్రతివారికి ఇంటి స్థలం కేటాయించాలని స్థలం ఉన్న ప్రతి పేదలకు ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతా ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు ఒకవేళ ప్రభుత్వం స్పందించని ఎడల ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను మేమే గుర్తించి పేదలను సమీకరించి గుడిసెలు వేయిస్తామని భూములను కబ్జా చేసుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జి కవిత జిల్లా కమిటీ సభ్యులు ఈ నరసింహ సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ ఐ భాస్కర్ కె శంకర్ జె ఆశీర్వాదం ప్రకాష్ కారత్ పెంటయ్య శంకరయ్య మాధవరెడ్డి కే శారద రత్నమ్మ రోజా రాణి శివ ప్రసాద్ నాగయ్య పుల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకల నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వం. ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



మంచిర్యాల బ్యూరో, నిర్మల్, మే 29, ప్రజాపాలన:పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం. ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించారు. వేడుకల్ని జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర ప్రగతి చాటేలా ఘనంగా నిర్వహించాలన్నారు.రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు.రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికలో వేడుకలు జరగాలని, ప్రతి గ్రామం నుంచి రైతులను డప్పులుతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలకు తీసుకొని రావాలని, అక్కడ ప్రభుత్వం ప్రతి రైతుకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహాయంపై తెలియజేయాలని, భోజన ఏర్పాట్లు ఉండాలని అన్నారు. జూన్ 8న ఊరురా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్ద చెరువు వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మ పూజ, భోజనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘనంగా చాటాలని సీఎస్ అన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల సందర్బంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయాలని, సఫాయన్న సలాం అన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.

**ప్రత్యేక అధికారులను నియమించాము : జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి**

జూన్ 2 న ఉదయం 9.00 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలోవేడుకలను ఘనంగా నిర్వహిస్తామని షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి ఇప్పటికే పలు ధఫాలుగా సమీక్ష సమావేశాలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి కార్యక్రమాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా పకడ్బందీగా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. జిల్లా %్రా% ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ రాంబాబు, అటవీ శాఖ అధికారి సునిల్, డిఆర్వో లోకేష్, ఆర్డీవో శ్రవంతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్లో చురుగ్గా జరుగుతున్న అభివృద్ధి పనులు



మేడిపల్లి, మే29 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ మేరకు డివిజన్లోని ప్రగతి నగర్లో వేస్తున్న సీసీ రోడ్డు పనులను రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాదేవి బోనాలు




మంచిర్యాల టౌన్, మే 29, ప్రజాపాలన: పాత మంచిర్యాల లోని గోదావరి నది ఒడ్డున గల గంగాదేవి ఆలయంలో మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య యువ నాయకులు నడిపెల్లి విజిత్ రావు మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్ లు హాజరై సోమవారం గంగాదేవికి బోనాలు సమర్పించారు. . ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నెన్నల నరసయ్య మాట్లాడుతూ గంగాదేవి ఆశీస్సులు కుల బాంధవుల మీద ఉండాలని గంగపుత్రులకు సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయించాలని మంచిర్యాల పట్టణంలో మోడరన్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయాలని రాముని చెరువు మత్స్య శాఖ ఆధీనంలో ఉండే విధంగా చర్య తీసుకోవాలని గంగపుత్రలకు రాజకీయ రంగంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ కునారపు చందు చెట్టుపల్లి గట్టయ్య రాష్ట్ర నాయకులు వంగల దయానంద్ ఎర్రోళ్ల మల్లయ్య బోరే యాదగిరి బోడెంకి మహేష్ గుమ్మల రమేష్ మంగిడి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఆర్ క్రికెట్ లీగ్ మ్యాచ్ ప్రారంభించిన మర్రి రాజశేఖర్ రెడ్డి



మేడిపల్లి, మే29 (ప్రజాపాలన ప్రతినిధి) :బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో కాప్రా , ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని క్రీడాకారులకు ఈసీఐఎల్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ మ్యాచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి పాల్గొని క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు చేపడుతున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బైరి రామచందర్ గౌడ్,కార్పొరేటర్లు శిరీష సోమ శేకర్ రెడ్డి, పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేకర్, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ బద్రుద్దున్,కప్రా కంటెస్టెంట్ కార్పొరేటర్ గూడ ఇంద్రయ్య, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బైరి భాస్కర్ గౌడ్,రవీందర్ రావు, రహీం, శ్రీకాంత్ గౌడ్, ఇందిరా గౌడ్,సుజాత, సికిందర్, మచ్చ పాండు గౌడ్, చిన్నా రావు, శ్రీను, మహమ్మద్ పాషా పాల్గొన్నారు.

## బ్రిడ్జి పూర్తి అయ్యిందిదని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపిన వాహనదారులు



ఇబ్రహీంపట్నం మే తేదీ 29 ప్రజా పాలన ప్రతినిధి: హయత్ నగర్ డివిజన్ లో హయత్ నగర్ నుండి మునగనూరు వచ్చే బ్రిడ్జి రహదారి పూర్తి కావన్తున్నందున వాహన దారులకు అంతరాయం లేకుండా పనులను శరవేగంగా పనులు పూర్తి చేసిన సందర్భంగా హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి వాహనదారులు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పొంగులేటి శీనన్న క్యాంప్ కార్యాలయం దాడిపై ఖండన: కోటా రాంబాబు



మధిర మే 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయంలో డా.కోట రాంబాబు విలేకరుల సమావేశంలో ప్రశాంతమైన వాతావరణం కల్గిన మధిర లో కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ఇటువంటి దాడులను మధిర ప్రజలు హర్షించరు. అంతా గమనిస్తున్నారు పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం మీద దాడి చేసి పూల కుండీలను, ఫ్లెక్సీ లను ధ్వంసం చేసిన దుండగులను కటినంగా శిక్షించాలి. జిల్లా వ్యాప్తంగానే కాదు రాష్ట్ర వ్యాప్తంగా పొంగులేటి శ్రీనన్న ను ఎదుర్కొనలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు సోదర భావం కల్గిన రాజకీయాలను మలినం చేసి ఇలాంటి చిల్లర పనులు చేస్తూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారుక్యాంప్ కార్యాలయం మీద దాడి చేసిన అనుమానితుల మీద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. విచారణ చేపట్టి దాడి చేసిన వ్యక్తులను కనిపెట్టి వారిని కటినంగా శిక్షించాలి అని అన్నారు నిన్న ఖమ్మం లోని ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో కూడా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని చీకటి కార్తీక్ అనే యువకుడిని కూడా అత్యంత దారుణంగా కాళ్ళతో తన్నుతూ దాడి చేశారు. పోలీసుల కళ్ళ ముందే ఆ యువకుడి మీద దాడి చేసిన వారందరినీ కూడా చట్టపరంగా శిక్షించాలి అని కోరారు.ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం అయితే మాత్రం ఉపేక్షించేది లేదు అని అన్నారుఈ కార్యక్రమంలో దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, చావలి రామరాజు, గోళ్ళ ఉద్ధండు, తాండ్ర తిరుమలరావు, గుండెమెడ బాలాజీ, అక్కినపల్లి నాగేశ్వరరావు, బాహాటం శ్రీనివాసరాజు, సోమ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ కి రేకుల షెడ్డు కోసం 10000 ఆర్థిక సహాయం అందజేత



మధిర మే 29 ప్రజాపాలన ప్రతినిధి : మధిర సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు వృద్ధులు మతిస్థిమితం లేని వారు అనాధలు ఆశ్రయం పొందుతున్నారు ఉన్న షెడ్ సరిపోక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఉమా ఈవెంట్స్ ఆర్గనైజేషన్ మధిర అధినేత ఉమా రేకుల షెడ్డు నిర్మాణం కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారుఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టం చేస్తూ ఉన్న వాళ్ళం ఉన్నదాంట్లో నలుగురికి అయినా సహాయ పడాలని నాకు తోచిన సహాయం అందించాను దాతలైన వారు ముందుకు వచ్చి మీకు తోచిన సహాయం అందిస్తారని కోరుకుంటున్నాను అన్నారు.ఆదరణ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి మాట్లాడుతూ రేకుల షెడ్డు కోసం సహాయం అందించిన ఉమా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతో మంది వృద్ధులు అనాధలు ఆశ్రమం పొందుతున్నారు రేకుల షెడ్డు కొరకు ముందుకు వచ్చి మీకు తోచిన సహాయం అందిస్తారని కోరుకుంటున్నాను

9963115303 నిస్సి

## కంటి వెలుగు తెలంగాణ ప్రజలకు వరం

మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యుల్లత వెంకటరెడ్డి మధిర రూరల్ మే 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ తరపున తెలంగాణ కంటి వెలుగు పథకంలో భాగంగా పిహెచ్సి దెందుకూరు పిహెచ్సి వైద్యులు డా పృథ్వి ఆధ్వర్యంలో మడుపల్లి గ్రామంలో అదన%శీ%గా ప్రజల సౌకర్యార్థం రెండవ టీం 5వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి శీలం విద్యుల్లత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సి కాలనీ శివాపురం రోడ్డులో ప్రైమరీ స్కూల్ పిఎస్ నందు తెలంగాణ కంటి వెలుగు పథకం రిబ్బన్ కట్ చేసి ప్రారంబించినారు. ఈ సందర్భంగా విద్యుల్లత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కంటి వెలుగు పథకం తెలంగాణ ప్రజలకు వరం అని ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో 6వార్డు కౌన్సిలర్ తొగరు లక్ష్మి ఓంకర్,తో పాటు పిహెచ్సి కంటి వెలుగు సిబ్బంది డా హేమలత హెచ్ఇఓ గోవింద్ హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఎస్ కొండయ్య ఎఎన్ఎమ్ జె విజయలక్ష్మి ఎఎన్ఎమ్ విజయ శివ సుబ్రహ్మణ్యం ఒప్టో మెట్రిస్ట్ నికిత ఆశ అంగన్వాడీ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సొసైటీ ద్వారా జీలుగులు జనుములు పంపిణీ

మధిర రూరల్ మే 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మధిర సొసైటీజీలుగులు,జనుములు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుమధిర సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ బిక్కీ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జిలుగులు,జనుములను రైతులకు సబ్సిడీలో పట్టణ మండల ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతు పట్ల రైతుకు అండగా ఉంటూ అనేక సంక్షేమలు తీసుకొచ్చిన మన ముఖ్యమంత్రి పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటేశ్వరావు కృష్ణ ప్రసాద్ అరిగి శ్రీనివాస్ రైతులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# కంటి వెలుగు తెలంగాణ ప్రజలకు వరం

**మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యుల్లత వెంకటరెడ్డి**



మధిర రూరల్ మే 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుజిల్లా వైద్య, ఆరోగ్యశాఖ తరపున తెలంగాణ కంటి వెలుగు పథకంలో భాగంగా పిహెచ్సి దెందుకూరు పిహెచ్సి వైద్యులు డా పృథ్వి ఆధ్వర్యంలో మడుపల్లి గ్రామంలో అదనంగా ప్రజల సౌకర్యార్థం రెండవ టీం 5వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి శీలం విద్యుల్లత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సి కాలనీ శివాపురం రోడ్డులో ప్రైమరీ స్కూల్ పిఎస్ నందు తెలంగాణ కంటి వెలుగు పథకం రిబ్బన్ కట్ చేసి ప్రారంబించినారు. ఈ సందర్భంగా విద్యుల్లత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కంటి వెలుగు పథకం తెలంగాణ ప్రజలకు వరం అని ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో 6వార్డు కౌన్సిలర్ తొగరు లక్ష్మి ఓంకర్,తో పాటు పిహెచ్సి కంటి వెలుగు సిబ్బంది డా హేమలత హెచ్ఇఓ గోవింద్ హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఎస్ కొండయ్య ఎఎన్ఎమ్ జె విజయలక్ష్మి ఎఎన్ఎమ్ విజయ శివ సుబ్రహ్మణ్యం ఒప్టో మెట్రిస్ట్ నికిత ఆశ అంగన్వాడీ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ సమన్ సేవింగ్ సర్టిఫికెట్ పోస్టర్ డిపార్ట్మెంట్ కార్యక్రమంలో కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్



ఇబ్రహీంపట్నం మే తేది 29 ప్రజాపాలన ప్రతినిధి :మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉమార్ ఖాన్ గూడ సంఘీ నగర్ మహిళలకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి పోస్టల్ డిపార్ట్మెంట్ సేవింగ్ ల గురించి మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ మహిళా అభివృద్ధి కోసం కొత్తగా మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని మహిళల భద్రత కోసం పోస్టల్ డిపార్ట్మెంట్ అనుసంధానంగా నగదును జమ చేసుకునేందుకు బ్యాంకు లావాదేవీల ద్వారా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందని గ్రామంలోని ఉన్న ప్రతి ఒక్కరూ అర్హత కలిగిన వారు వెంటనే మన గ్రామంలో ఉన్న పోస్టల్ శాఖను సంప్రదించి ఆధార్ కార్డు అలాగే పాన్ కార్డు రెండు ఫోటోలు తీసుకొని వచ్చి వెంటనే ఈ ఖాతాను ఓపెన్ చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే నగదు రూపన ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భరోసా ద్వారా జమ చేసుకుంటే ఇలాంటి మోసాలకు తావు లేకుండా ఎక్కువ వడ్డీని పొందే సదుపాయం కలదని అన్నారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ డివిజనల్ మెయిల్ ఓవర్ సీస్ దన్ రాజ్ , అనుకు, గ్రామంలోని పొదుపు సంఘాల మహిళలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్డ్ వారి దుప్పట్లు పంపిణి



మధిర మే 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ మరియు ఆదరణ ఫౌండేషన్ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమంమధిర మెయిన్ రోడ్ లోని కోనా శ్రీనివాసరావు ధర్మపత్ని రాణి కిరాణా షాపుదంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో మధిర మున్సిపాలిటీ కార్మికులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ వారి ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ మరియు జిలుగుమాడు ఆదరణ ఫౌండేషన్ అనాధాశ్రమంలో వృద్ధులు మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ కోనా శ్రీనివాసరావు, రాణి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీదవారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సత్కార్యం చేస్తున్నందుకు దంపతులిద్దరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోనా శ్రీనివాసరావు ధర్మపత్ని రాణి కుటుంబ సభ్యులు కోట రాధ, వంశీకృష్ణ, సోనిక, పేర్ల సౌమ్య, సంతోష్ కుమార్, సాయి శివాని లతో పాటుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి లయన్ కుంచం కృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ లయన్ వంగవేటి రాజశేఖర్, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు లయన్ కురువెళ్ళ వెంకట పురుషోత్తమరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్రావు, చేడే రామకోటేశ్వరరావు, దాచేపల్లి రాము, నంబూరు మురళీకృష్ణ, కాజా చక్రధర్ రావు, నిస్సిహరిని తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మల్లారెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఘాటుగా హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ జిల్లా. ప్రజా పాలన ప్రతినిధి.. ఘాట్ కేసర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఘాట్ కేసర్ – కొండాపూర్ రైల్వే బ్రిడ్జి పనుల నిర్లక్షాన్ని నిరసిస్తూ దీక్ష లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాంగ్రెస్ పార్టీ పై నిందలు వేయడం ఎంత వరకు సబబు అని ఎద్దేవా చేశారు. రైల్వే వంతెన పనులు నడవకపోవడం చేత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. పది రోజులలో బ్రిడ్జి పనులు పునః ప్రారంభించకపోతే మల్లారెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిళ్ల ముత్యాలు యాదవ్,కట్ట జనార్దన్ రెడ్డ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగరేణి శ్రీనివాస్ రెడ్డి పీర్జాదిగూడ మున్సిపల్ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఘట్కేసర్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉల్లి ఆంజనేయులు యాదవ్ కట్కూరి నర్సింగరావు రాజరత్నం కట్ట ఆంజనేయులు కాంగ్రెస్ మహిళా సెక్రెటరీ సగ్గు అనిత శ్రీనివాస్ ఎర్రమాధవి రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి, మామిళ్ల కార్తిక్ యాదవ్ , మామిళ్ళ చిత్తారి యాదవ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రె మహేష్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్ నాయక్ %చీూఖ×% అధ్యక్షులు శివ నాయక్ నాయకులు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అలరించిన నృత్య ప్రదర్శనకోన లిఖితను ఘన సత్కరించిన కళాకారులు

మధిర రూరల్ మే 29 ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు విజయవాడ లో కౌతు పూర్ణనందం కళ వేదిక లోస్వర్గీయ నందమూరి తారకరామారావు 100 జయంతి సందర్భంగా గానలహరిసినీ సంగీత విభావరివారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించిన కోన లిగుతాను ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేసిన కళాకారులు. నేపథ్యగాయుకులు సామజిక సేవకులు ప్రముఖ రంగస్థలనటులు డాక్టర్ యూ వి రత్నం మాట్లాడుతూ.ఏశోధ కృష్ణా పేరుతో శాస్ట్రీ యా నృత్యం ప్రదర్శన చేసి ప్రేక్షకులు ను అద్భుతంగా అలరించిందని మంచి భవిష్యత్తు ఉందని తల్లిదండ్రులు పాపపై ప్రత్యేక శ్రద్ధ చూపించి భరతనాట్యం పాటలు నేర్పించి లిఖితను ఉన్నత శిఖరాలకు వెళ్లేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమం లో భాగంగా మధిర కే సి జి ఫౌండర్ తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ సెక్రటరీ కోన నర్సింహా రావు, కనపర్తి ప్రకాష్ మిత్రులు నవీన్ ప్రముఖ జానపద కళ కారులు లంకా కొండయ్య, రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ పాదుకులకు పంచామృత అభిషేకం



మంచిర్యాల బ్యూరో, మే 29, ప్రజాపాలన : లోక కళ్యాణార్థం మంచిర్యాల పట్టణంలో ఇంటింటా 108 రోజుల పాటు నిర్వహిస్తున్న హనుమాన్ చాలిసా పారాయణంలో భాగంగా సోమవారం వెండితో చేసిన శ్రీరామ పాదుకులకు సోమవారం ఘనంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలో గత 54 రోజులుగా హనుమాన్ చాలిసా పారాయణ ప్రచారకులు నిత్య శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక విశ్వనాథ ఆలయంలోని దక్షిణముఖంగా కొలువైన శ్రీ అంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు వామనభట్ల బాలకృష్ణశర్మ వేద మంత్రోచ్చరణ మధ్య పంచామృత అభిషేకం నిర్వహించారు. మిగితా 54 రోజుల పాటు పట్టణంలోని పలువురు ఇండ్లలో నిర్వహించే హనుమాన్ చాలిసా పారాయణంలో దాతల సహకారంతో తయారు చేయించిన ఈ రాములవారి పాదులకను పూజలో ఉంచి పారాయణం నిర్వహించనున్నట్లు హనుమాన్ చాలిసా పారాయణ ప్రచారకులు నిత్య శ్రీనివాస్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఛైర్మన్ వల్ల కిరణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొంతుల ముఖేష్, యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి కమలాకర్, పల్లెర్ల శ్రీనివాస్, అక్కెనపల్లి రవీందర్, అప్పాల శ్రీధర్, వుత్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ 9వ ర్యాంకు విద్యార్థిని సత్కరించిన వానవీక్లబ్



మంచిర్యాల బ్యూరో, మే 29, ప్రజాపాలన : తెలంగాణ 2023 పాలిసెట్ పరీక్ష ఫలితాల్లో 9వ ర్యాంకు సాధించిన రేగొండ అక్షితకుమార్ ను మంచిర్యాల వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. మంచిర్యాలకు చెందిన రేగొండ అనిత లచ్చన్న దంపతుల కుమారుడు అక్షితకుమార్ ఇటీవల విడుదలైన తెలంగాణ రాష్ట్ర పాలిసెట్ ఫలితాల్లో 9వ ర్యాంకు సాధించిన ప్రతిభ కనబర్చాడు. దీంతో వానవీక్లబ్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు ముక్తా శ్రీనివాస్, రీజియన్ ఛైర్మన్ కొంకుముట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ సెక్రటరి కాచం సతీష్, జోన్ ఛైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, వాసవీక్లబ్ అధ్యక్షుడు నలుమాను ప్రవీణ్, కార్యదర్శి యెర్రం వెంకటేశ్, కోశాధికారి చిలువేరు మహేష్ పాల్గొని విద్యార్థిని శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

## రైతులకు సొసైటీ ద్వారా జీలుగులు జనుములు పంపిణీ



మధిర రూరల్ మే 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మధిర సొసైటీజీలుగులు,జనుములు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుమధిర సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ బిక్కీ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జిలుగులు,జనుములను రైతులకు సబ్సిడీలో పట్టణ మండల ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతు పట్ల రైతుకు అండగా ఉంటూ అనేక సంక్షేమలు తీసుకొచ్చిన మన ముఖ్యమంత్రి పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటేశ్వరావు కృష్ణ ప్రసాద్ అరిగి శ్రీనివాస్ రైతులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు




# 'హరిహర వీరమల్లు' పరిస్థితేంటి ?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ సినిమా 'హరిహర వీరమల్లు'. ఈ సినిమా నుంచి అప్ డేట్ కోసం పవన్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్ కి బ్రేక్ పడింది. నిజానికి ఈ నెలలో ఈ చిత్రం కొత్త షెడ్యూల్ ను స్టార్ట్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ, పవన్ ఫుల్ బిజీ షెడ్యూల్స్ కారణంగా ఈ నెలలో కూడా ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ కాలేదు. ఇప్పుడున్న సమాచారం ప్రకారం జూన్ నెలలో హరిహర వీరమల్లు కొత్త షెడ్యూల్ స్టార్ట్ అవుతుంది అని అంటున్నారు. ఈ కొత్త షెడ్యూల్ లో యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేయబోతున్నారు. సినిమాలో ఇంటర్వెల్ కి ముందు వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్.. సినిమా మొత్తంలోనే హైలైట్ గా ఉంటుందట. అందుకే, ఈ షెడ్యూల్ కి ఎక్కువ డేట్స్ పట్టేలా ఉంది. కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరీ ఈ సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.




# పవర్ ఫుల్ పోస్టర్ ను రిలీజ్ చేసిన "బ్రో" మేకర్స్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ తొలిసారి బ్రో అనే బిగ్గీ కోసం చేతులు కలిపారు. సముద్రఖని దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 28, 2023న భారీగా థియేటర్ల లో విడుదల కానుంది. ఈ హీరోలు ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో ఉన్న పవర్ ఫుల్ పోస్టర్‌ను మేకర్స్ నేడు విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో వీరిద్దరూ సూపర్ స్టైలిష్ గా కనిపిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటుంది. హీరోల అభిమానులు వారిని కలిసి చూడటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బ్రహ్మానందం, రోహిణి మొల్లేటి, సుబ్బరాజు, తనికెళ్ల భరణి, రాజా చెంబోలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి త్రివిక్రమ్ స్క్రిప్ట్ రాశారు. జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ కామెడీ డ్రామాను భారీ స్థాయిలో నిర్మించింది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'వి-మెగా పిక్చర్స్' అంతకు మించి దిగదా?




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్– యూవీ క్రియేషన్స్ విక్రమ్ రెడ్డి వి మెగా పిక్చర్స్ అనే కొత్త నిర్మాణ సంస్థని స్థాపించిన సంగతి తెలిసిందే. ఈ బ్యానర్లో కొత్త వాళ్లతో సినిమాలు చేయడం..ఔత్సాహికుల్ని ప్రోత్సహిం చడం కోసం ఈ సంస్థ స్థాపించినట్లు రామ్ చరణ్ మాటల సందర్భంలో అన్నారు. కానీ మాటలకు.. బయట పనులకు చాలా వ్యత్యాసమే కనిపిస్తుందని అప్పుడే విమర్శలు మొదలయ్యాయి. తొలి సినిమా ముందు అఖిల్ తో అన్నారు. అదిపోయాక నిఖిల్ వచ్చాడు. చివరిగా అతన్నే హీరోగా పెట్టుకుని తొలి సినిమా మొదలు పెడుతున్నారు. చరణ్..విక్రమ్ కి తోడుగా అభిషేక్ అగ్గర్వాల్ కూడా తోడవుతున్నాడు. మరి ఇది చిన్న సినిమా అవుతుం దా? నిఖిల్ పాన్ ఇండియా హీరో. 'కార్తికేయ-2'తో అతనేంటే అందరికీ తెలిసి పోయాడు. దీంతో ఈ సంస్థ ఎదిగిన హీరోల్ని మరింత పాపులర్ చేయడానికి ఏర్పాటు చేసారా? లేక కొత్త వాళ్లని పైకి లేపడానికా? అన్న సందేహం రాకమానదు. టైర్-2 హీరోలతో సినిమాలు నిర్మించేందుకే 'వి మెగా పిక్చర్స్' ఏర్పాటైందని ఓ సెక్షన్ ఆడియన్స్ అప్పుడే అంచనాకి వచ్చేస్తున్నారు. ఈ సినిమా అయిన తర్వాత అకిల్ తోనో...పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో నో మరో సినిమా అంటున్నారు. అది కూడా జరిగితే వి మెగా పిక్చర్స్ ప్లానింగ్ ఏంటన్నది ఓ క్లారిటీ వచ్చేస్తుంది. పేరు కొత్త వాళ్లతోనూ ...సినిమాలు చేయడం పాత హీరోలతోనా? అన్న విమర్శలు మూటగట్టుకోక తప్పదు. నిజానికి చరణ్ బ్యానర్ ఏర్పాటు చేస్తున్నాడు అనగానే కొత్త వాళ్లకోసమేనని అంతా సంతోషించారు. ప్రతిభావం తుల్ని గుర్తించి అవకాశాలి స్తారని ఆశించారు. కానీ ఇక్కడ కొత్త అనే టాపిక్ ఎక్కడా వినిపించడం లేదు. దిల్ రాజు..సురేష్ బాబు లాంటి వారు తమ పెద్ద బ్యానర్లలోనే కొత్త వాళ్లకి అవకాశాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. దర్శకులు.. నటులు..సాంకేతిక నిపుణుల్ని తమ సంస్థల ద్వారా ఎలాంటి సిఫార్స్ లేకుండా తీసుకుంటున్నారు. అలాంటింది రామ్ చరణ్ వాళ్లకు మించి చేయగల్గాలి. కానీ ఈ సన్నివేశం ప్రస్తుతానకైతే దరిదాపుల్లో ఎక్కడా కనిపించడం లేదు. మరి వి మెగా పిక్చర్స్ లెక్క ఏంటన్నది తెలియాలి.

# ది వన్ అండ్ ఓన్లీ సాయి పల్లవి..!

ఈ తరం నటీమణుల్లో సహజత్వానికి దగ్గరగా తమ పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేసేది ఎవరని చెప్పుకునే పేర్లలో సాయి పల్లవి ఒకరు. ఆమె చేసిన సినిమాలు.. ఎంచుకున్న పాత్రలు చూస్తే ఆమె ఎంత సహజ నటి అన్నది అర్థమవుతుంది. మలయాళంలో ప్రేమమ్ సినిమాతో మెప్పించిన సాయి పల్లవి తెలుగులో భానుమతి పాత్రలో ఇక్కడ ఆడియన్స్ ని ఫిదా చేసింది. టాలీవుడ్ ఎంట్రీ తర్వాత సాయి పల్లవి ఇమేజ్ మారిపోయింది. మిగతా భాషల్లో ఏమో కానీ తెలుగు సినిమాల్లో సాయి పల్లవి మంచి పాత్రలు చేస్తూ వచ్చింది. శ్యామ్ సింగ రాయ్ విరాటపర్వం ఇలా తన నటనతో ప్రేక్షకులను తన అభిమానులుగా చేసుకుంది సాయి పల్లవి. ఓ పక్క యాక్టర్ గా కెరీర్ కొనసాగిస్తూనే డాక్టర్ కోర్స్ చేసింది సాయి పల్లవి. ప్రేమం తర్వాత ఆమె జార్జియా వెళ్లి ఎం.బి.బి.ఎస్ చేసింది. సాయి పల్లవి నటించిన ప్రేమమ్ సినిమా నేటితో 8 ఏళ్లు పూర్తి చేసుకుంది. హీరోయిన్ గా సాయి పల్లవి కెరీర్ మొదలై ఎనిమిది ఏళ్లు అవుతుందన్నమాట. అయితే ప్రేమం కన్నా ముందు సాయి పల్లవి కస్తూరి మాన్ ధామ్ ధూమ్ సినిమాల్లో చిన్న పాత్ర చేసింది సాయి పల్లవి. అంతేకాదు పలు టీవీ డాన్స్ షోస్ లో కూడా సాయి పల్లవి టాలెంట్ చూపించింది. డాన్స్ అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉంది కాబట్టే ఆమె చేస్తున్న సినిమాల్లో పాటలకు అంత ప్రాధాన్యత ఉంటుంది. సాయి పల్లవి సినిమాలో ఉందంటే ఆ సినిమా సంథింగ్ స్పెషల్ అన్న క్రేజ్ తెచ్చుకుంది. అంతేకాదు ఆమె సినిమాలోని ఏదో ఒక సాంగ్ యూట్యూబ్ లో వంద మిలియన్ వ్యూస్ రాబట్టాల్సిందే. ఈతరం హీరోయిన్స్ లో ఎవరికీ లేని మరో క్వాలిటీ సాయి పల్లవిలో ఉంది. అదేంటి అంటే హిట్ పడగానే రెమ్యునరేషన్ డబుల్ చేస్తుంటారు కానీ ఆమె అలా చేయదని టాక్.




అంతేకాదు గ్లామర్ షో విషయంలో కూడా సాయి పల్లవి దూరంగా ఉంటుంది. తను చేస్తున్న సహజ పాత్రలకు మేకప్ లెస్ తో సహజంగానే కనిపిస్తుంది సాయి పల్లవి. విరాటపర్వం తర్వాత తెలుగులో సినిమా ఒకే చేయని సాయి పల్లవి కావాలని గ్యాప్ ఇవ్వలేదు అలా వచ్చిందని అంటుంది. ప్రస్తుతం తమిళంలో మాత్రం శివ కార్తికేయన్ హీరోగా చేస్తున్న సినిమాను అమ్మడు ఒకే చేసింది. ఈ సినిమాను రాజ్ కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్ లో కమల్ హాసన్ నిర్మిస్తున్నారు.

# మేమ్ ఫేమస్.. 3 రోజుల్లోనే అన్ని కోట్లు

తెలుగులో కొంత కాలంగా యూత్ఫుల్ కామెడీ ఎంటర్టైనర్లు పెద్దగా రావడం లేదు. దీంతో ఇలాంటి చిత్రాల కోసం ప్రేక్షకులు వేయి కళ్లతో వేచి చూస్తున్నారు. ఇలాంటి తరుణంలోనే తాజాగా ఆడియెన్స్ ముందుకు వచ్చిన క్రేజీ మూవీనే 'మేమ్ ఫేమస్'. సుమంత్ ప్రభాస్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మే 26వ తేదీన ఎంతో గ్రాండ్గా విడుదల అయింది. తెలంగాణలోని పల్లెటూరి బ్యాగ్రౌండ్తో రూపొందిన 'మేమ్ ఫేమస్' మూవీ విడుదలకు ముందే భారీ స్థాయిలో అంచనాలను ఏర్పరచుకుంది. అందుకు అనుగుణంగానే దీనికి ప్రీమియర్ షోల నుంచే మంచి టాక్ వచ్చింది. దీంతో మొదటి రోజే ఈ సినిమా రూ. 1.10 కోట్లు గ్రాస్ను వసూలు చేసి సత్తా చాటుకుంది. ఆ తర్వాత కూడా ఇదే ఊపును కొనసాగించిందనే చెప్పుకోవాలి. మొదటి రోజే మంచి వసూళ్లను రాబట్టిన సుమంత్ ప్రభాస్ 'మేమ్ ఫేమస్' మూవీ.. రెండు మూడు రోజుల్లోనూ ఎవరూ ఊహించని విధంగా హోల్డ్ చేసింది. ఫలితంగా శని ఆదివారాల్లోనూ అద్భుతమైన కలెక్షన్లను వసూలు చేసింది. ఇలా ఈ సినిమా మూడు రోజుల్లోనే ఏకంగా రూ. 3.10 కోట్లు గ్రాస్ను రాబట్టి సత్తా చాటుకుంది. దీనిపై చిత్ర యూనిట్ ఫుల్ ఖుషీగా ఉందనే చెప్పాలి. క్రేజీ కాన్సెప్టుతో వచ్చిన 'మేమ్ ఫేమస్' మూవీకి వీకెండ్లో అత్యధిక వసూళు దక్కాయి. ఇదే విధంగా వీక్ డేస్లో కూడా ఈ సినిమా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే ఛాన్స్ ఉందని చిత్ర యూనిట్ ఆశాభావంతో ఉంది. ఇదే కంటిన్యూ అయితే ఈ చిత్రం మరో రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ టార్గెట్ను కూడా చేరుకుని క్లీన్ హిట్గా నిలుస్తుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సుమంత్ ప్రభాస్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన 'మేమ్ ఫేమస్' మూవీలో మణి ఏగుర్ల మౌర్య చౌదరి సార్య సిరి రాసి అంజి తదితరులు కీలక పాత్రలను పోషించారు. ఈ సినిమాను చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ బ్యానర్పై అనురాగ్ రెడ్డి శరత్ చంద్రు మనోహరన్లు నిర్మించారు. దీనికి కల్యాణ్ మాణిక్ సంగీతం ఇచ్చారు.




# ఆదిపురుష్ నుంచి రాం సీతా రాం !




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఓం రౌత్ దర్శకత్వంలో వస్తోన్న భారీ పాన్ ఇండియా సినిమా "ఆదిపురుష్". మైథలాజికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. జూన్ 16న విడుదల కానున్న ఈ చిత్రంపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'రాం సీతా రాం వీడియో పాటను విడుదల అయింది. 'నువ్వు రాజకుమారివి జానకి.. నువ్వు ఉండాల్సిది రాజభవనంలో' అని సీత పాత్రధారి కృతీ సనన్‌కు ప్రభాస్ చెబితే.. 'నా రాఘవ ఎక్కడుంటే అదే నా రాజమందిరం.. మీ నీడైనా మిమ్మల్ని వదిలివెళుందేమో.. ఈ జానకి వెళ్లదు' అని ఆమె సమాధానంగా చెబుతుంది. 'ఆదియు అంతము రాముడిలోనే.. మా అనుబంధం రాముడితోనే' అంటూ మొదలైన పాటలో రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం చాలా బాగుంది.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989